

# ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 27-10-2026 | సంపుటి - 31 | సంచిక - 153 | రూ : 4 | పేజీలు: 8





## భారతీయులకు ఆస్ట్రేలియా వీసా..
## అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్!

- ఆస్ట్రేలియా వీసా దరఖాస్తులకు బయోమెట్రిక్స్ తప్పనిసరి
- భారతీయులకు నేటి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త నిబంధన
- వేలిముద్రలు, ఫేషియల్ ఇమేజ్‌ను కేంద్రాల్లో సమర్పించాలి
- గుర్తింపు మోసాలను అరికట్టి, వ్యవస్థను పటిష్ఠం చేసేందుకే ఈ మార్పు
- వీసా జారీ సమయంపై ప్రభావం ఉండదని ప్రభుత్వం స్పష్టీకరణ

ఆస్ట్రేలియా వెళ్లాలనుకునే భారతీయ విద్యార్థులు, ఉద్యోగులు, పర్యాటకులకు ఇది ముఖ్యమైన అప్‌డేట్. ఆ దేశ ప్రభుత్వం వీసా దరఖాస్తుల ప్రక్రియలో కీలక మార్పులు చేసింది. వీసా వ్యవస్థను మరింత సురక్షితంగా **తరువాయి 2లో**

## ప్రస్తుతానికి ఇరాన్‌పై దాడి లేదు
## ట్రంప్ కీలక వ్యాఖ్యలు

- ఇరాన్‌పై సైనిక దాడులకు తాత్కాలిక విరామం **2లో**
- ఒప్పందమా, సైనిక చర్యా అనేది ఇంకా నిర్ణయించలేదన్న ట్రంప్
- మధ్యవర్తులుగా ఖతార్, పాకిస్థాన్ దౌత్య ప్రయత్నాలు



# ఢిల్లీ నార్త్ బ్లాక్‌లో అగ్నిప్రమాదం




- ఘటనా స్థలానికి ఆరు ఫైర్ ఇంజిన్లు
- భవనం పైకప్పుపై మరమ్మతు పనులు
- దట్టమైన పొగలు కనిపించడంతో కలకలం
- మంటలను అదుపులోకి తీసుకొచ్చిన సిబ్బంది

దేశ రాజధాని ఢిల్లీలోని కీలక ప్రభుత్వ భవనం నార్త్ బ్లాక్‌లో సోమవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. భవనం పైకప్పుపై ఉన్న ఏసీ యూనిట్ వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం. దీంతో అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. నార్త్ బ్లాక్ సమీపంలో దట్టమైన పొగలు కనిపించడంతో ఆ ప్రాంతంలో కలకలం రేగింది. రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవ్‌రా పార్లమెంటుకు వెళ్తుండగా భవనం వెనుక వైపు నుంచి పొగలు వస్తున్నట్లు గుర్తించారు. **తరువాయి 2లో**

## తుమ్మిడిహెట్టి నుంచి
# ఎల్లంపల్లికి నీళ్లు తెస్తారా?

- నేను రెడీ...నీళ్లు రాకుంటే మీరు రాజీనామా చేస్తారా?
- మంత్రి ఉత్తమ్‌కు మాజీమంత్రి హరీశ్‌రావు సవాల్



హైదరాబాద్ : తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణం పట్ల తమకు అభ్యంతరం లేదని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు అన్నారు. అయితే తుమ్మిడిహెట్టి నుంచి గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లికి నీళ్లు ఎలా తెస్తారని ప్రశ్నించారు. ఒకవేళ తెస్తే తాను రాజీనామా చేస్తాననీ, నీళ్లు రాకుంటే రాజీనామా చేస్తారా?అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సవాల్ విసిరారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ తుమ్మిడిహెట్టి డీపీఆర్ బయటపెట్టాలని డిమాండ్ చేశారు. తుమ్మిడిహెట్టి వద్ద నీళ్లు లేవని తేల్చిన తర్వాతే మేడిగడ్డకు పోవాల్సి వచ్చిందని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరమనీ, కరువును తరిమికొట్టే శక్తి ఆ ప్రాజెక్టుకు ఉందన్నా రు. మేడిగడ్డ మరమ్మత్తు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. కన్నెపల్లి పంపుహౌస్‌లను ప్రారంభించాలని కోరారు. తమకు రాజకీయాలు ముఖ్యం కాదనీ, తెలంగాణ ప్రయోజనాలే ప్రధానమని అన్నారు. తుమ్మిడిహట్టి ఎత్తు 152 మీటర్లకు ప్రయత్నం చేస్తున్నారనీ, మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకుంటే మంచిదేనని చెప్పారు. కానీ అక్కడ నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీ మూడు లేఖలు మూడుసార్లు చెప్పిందనీ, ప్రత్యామ్నాయం చూసుకోవాలని చెప్పిందని గుర్తు చేశారు. ఇవన్నీ ఆలోచించి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని వివరించారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. పట్టిసీమ మోటార్ల ద్వారా చంద్రబాబు నీళ్లు ఎత్తితే దేవాదుల నుంచి ఎందుకు నీళ్లు ఎత్తడం లేదని సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. ఎన్ని రోజులు, ఎన్ని గంటలు మోటార్లు నడిపించారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేవాదుల, కల్వకుర్తి మోటార్లను నడిపి ఉంటే ప్రజలకు ఇబ్బందులు వచ్చేవి కాదన్నారు.అందుకే ఇది కాలం తెచ్చిన కరువు కాదనీ, కాంగ్రెస్ తెచ్చిన కరువని విమర్శించారు.



# మహారాష్ట్రతో చర్చలు సానుకూలం

- తుమ్మిడిహెట్టిపై సీఎం రేవంత్ రెడ్డి
- ప్రాజెక్ట్ ఎత్తు, ముంపు ప్రభావంపై
- అధ్యయనం చేయాలని సూచన
- ముంబయిలో ఇరు రాష్ట్రాల సీఎంల భేటీ
- గత ఒప్పంద పున:పరిశీలనకు అభ్యంతరం లేదు :మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్

హైదరాబాద్ : తుమ్మిడి హెట్టి ప్రాజెక్ట్‌పై మహారాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రాణహిత నదిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్రాష్ట్ర అంశాలపై చర్చించేందుకు ముంబయిలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్‌లో సోమవారం కీలక సమావేశం జరిగింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రితో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సమావేశమైంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాజెక్ట్ ఎత్తు, ముంపు ప్రభావం తదితర అంశాలపై ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం రేవంత్‌రెడ్డి తుమ్మిడి హెట్టి ప్రాధాన్యతను ఫడ్నవీస్‌కు వివరించారు. పూర్వ హైదరాబాద్ సంస్థానంలో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలకు ఉన్న చారిత్రక **తరువాయి 2లో**

## అర్నాబ్ ఎఫెక్ట్..
# పాపికొండలు విహారయాత్రకు బ్రేక్



- అర్నాబ్ తుపాన్ ముప్పుతో పాపికొండల యాత్ర తాత్కాలికంగా రద్దు
- సోమవారం నుంచి బోట్ల రాకపోకలను నిలిపివేస్తూ అధికారుల ఆదేశాలు
- వాతావరణం అనుకూలించాకే మళ్లీ అనుమతిస్తామని వెల్లడి

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్నాబ్' తుపాను హెచ్చరికల నేపథ్యంలో, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాపికొండల విహారయాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు **తరువాయి 2లో**



## భారీగా తగ్గిన మలేరియా టీకా ధర
# 10 లక్షల మంది పిల్లలకు రక్షణ!

- ఒక్క డోసు ధర రూ.600 లోపే
- 2027 ప్రారంభం నుంచి కొత్త ధర అమలు
- మూడేళ్లలో 50 మిలియన్ డాలర్ల ఆదా
- మరో 10 లక్షల మంది పిల్లలకు టీకా అవకాశం
- నాలుగు డోసులతో మలేరియా కేసులు తగ్గే అవకాశం
- ఆఫ్రికా దేశాల్లో వ్యాక్సిన్ పంపిణీకి ప్రాధాన్యం **2లో**

## జీఎస్‌టీ రీఫండ్...
# విమానయాన సంస్థలకు భారీ ఊరట

- రద్దు అయిన టికెట్లపై చెల్లించిన జీఎస్‌టీ రిఫండ్‌కు ట్రైబ్యునల్ ఆమోదం
- సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు రూ. 45.92 లక్షలు వడ్డీతో చెల్లించాలని ఆదేశం
- ప్రయాణికులకు ముందే పూర్తి డబ్బులు వాపస్ చేశామన్న విమానయాన సంస్థ



విమాన ప్రయాణాలు రద్దయితే జీఎస్‌టీ రిఫండ్ పొందే అంశంపై జీఎస్‌టీ అపిలేట్ ట్రైబ్యునల్ (జీఎస్‌టాట్) ఎర్నాకుళం బెంచ్ ఒక కీలక తీర్పును వెలువరించింది. కొవిడ్ 19 సమయంలో రద్దయిన విమాన టికెట్లపై చెల్లించిన పన్నును ఎయిర్‌లైన్ కంపెనీలు రిఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు సింగపూర్ ఎయి **తరువాయి 2లో**

# మహారాష్ట్రతో చర్చలు సానుకూలం

హైదరాబాద్ : తుమ్మిడి హెట్టి ప్రాజెక్ట్‌పై మహారాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు.ప్రాణహిత నదిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక, అంతర్రాష్ట్ర అంశాలపై చర్చించేందుకు ముంబయిలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్‌లో సోమవారం కీలక సమావేశం జరిగింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రితో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సమావేశమైంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాజెక్ట్ ఎత్తు, ముంపు ప్రభావం తదితర అంశాలపై ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం రేవంత్‌రెడ్డి తుమ్మిడి హెట్టి ప్రాధాన్యతను ఫడ్నవీస్‌కు వివరించారు. పూర్వ హైదరాబాద్ సంస్థానంలో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలకు ఉన్న చారిత్రక అనుబంధాన్ని ప్రస్తావించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధానంగా వెనుకబడిన అటవీ ప్రాంతమని తెలిపారు. అక్కడి గిరిజనులు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను మహారాష్ట్ర సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కొమురం భీం సాగించిన జల్, జంగిల్, జమీన్ పోరాటాన్ని గుర్తుచేశారు. ఆ పోరాట కాలం నుంచి ఆదిలాబాద్ ప్రాంత ప్రజలు సాగు, తాగునీటి సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయ సదుపాయం అందుబాటులోకి వస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధితో పాటు మహారాష్ట్రలోని సరిహద్దు ప్రాంతాలకూ ప్రయోజనం కలుగుతుందని వివరిం చారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ కేవలం సాగునీటి ప్రాజె క్టు మాత్రమే కాదనీ, రెండు రాష్ట్రాలను భౌతికంగా అనుసంధానించే వారధిగా కూడా నిలుస్తుందన్నారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమాని కి రెండు రాష్ట్రాల సహకారం అవసరమన్నారు. పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తు మ్మి డి హె ట్టి బ్యా రే జీ ని ర్మా ణా ని కి సహకరించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రికి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

*** ఎత్తుపై స్వతంత్రంగా అధ్యయనం : ఫడ్నవీస్**

తుమ్మిడి హెట్టి ప్రాజెక్ట్ వల్ల మహారాష్ట్రపై ప్రతికూల ప్రభావం లేకపోతే నిర్మాణానికి గతంలో కుదిరిన ఒప్పందాన్ని పున: పరిశీలించేందుకు తమకు అభ్యంత రం లేదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తెలిపారు. కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ)తో పాటు స్వతంత్రంగా అధ్యయనం చేపట్టేందుకు తమ ప్రభు త్వం నిర్ణయించిందని తెలిపారు.

## భారతీయులకు ఆస్ట్రేలియా వీసా..
# అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్!

ఆస్ట్రేలియా వెళ్లాలనుకునే భారతీయ వి ద్యా ర్థు లు , ఉ ద్యో గు లు , పర్యాటకులకు ఇది ముఖ్యమైన అప్‌డేట్. ఆ దేశ ప్రభుత్వం వీసా దరఖాస్తుల ప్రక్రియలో కీలక మార్పులు చేసింది. వీసా వ్యవస్థను మరింత సురక్షితంగా, పటిష్ఠంగా మార్చే లక్ష్యంతో భారత్‌లోని దరఖాస్తుదారులకు బయోమెట్రిక్ వివరాల సేకరణను తప్పనిసరి చేసింది. ఈ కొత్త నిబంధనలు నేటి (అక్టోబర్ 26) నుంచే అమల్లోకి వచ్చాయి. దీని ప్రకారం కొత్తగా వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారు తమ వేలిముద్రలతో పాటు 'ఫేషియల్ ఇమేజ్' కూడా అందించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ కోసం దరఖాస్తుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆస్ట్రేలియా హైకమిషన్ స్పష్టం చేసింది. బయోమెట్రిక్స్ అందించాల్సిన అవసరం ఉన్నవారికి ఆస్ట్రేలియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ అఫైర్స్ నుంచి అధికారికంగా ఈమెయిల్ ద్వారా సమాచారం అందుతుంది. ఆ తర్వాత వారు దేశవ్యాప్తంగా ఉన్న 16 వీఎఫ్ఎస్ గ్లోబల్ కేంద్రాల్లో ఒకదానికి వెళ్లి తమ బయోమెట్రిక్ వివరాలను నమోదు చేసుకోవచ్చు. అర్హులైన కొందరు 'ఆస్ట్రేలియన్ ఇమ్మి యాప్' ద్వారా కూడా ఈ ప్రక్రియను పూర్తి చేసే వెసులుబాటు కల్పించారు.గుర్తింపు మోసాలను అరికట్టడం, చట్టబద్ధమైన దరఖాస్తుదారుల వివరాలకు భద్రత కల్పించడం, వలస వ్యవస్థ సమగ్రతను కాపాడటమే ఈ మార్పుల ముఖ్య ఉద్దేశమని ఆస్ట్రేలియా ప్రభుత్వం తెలిపింది.బయోమెట్రిక్స్ సేకరణ వల్ల వీసా ప్రాసెసింగ్ సమయంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండదని, అయితే దరఖాస్తుదారులు తమకు ఈమెయిల్ అందిన వెంటనే ఆలస్యం చేయకుండా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించింది. అధికారిక లేఖ రాకుండా అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవద్దని కూడా స్పష్టం చేసింది. ఇప్పటికే దాదాపు 60 దేశాల్లో ఆస్ట్రేలియా ఈ బయోమెట్రిక్స్ విధానాన్ని అమలు చేస్తోంది. తాజాగా ఈ జాబితాలో భారత్‌ను కూడా చేర్చింది. దరఖాస్తుదారుల నుంచి సేకరించిన సమాచారాన్ని ఆస్ట్రేలియా, భారత చట్టాలకు అనుగుణంగా అత్యంత భద్రంగా, ఎన్‌క్రిప్టెడ్ పద్ధతిలో నిర్వహిస్తామని హామీ ఇచ్చింది. ఆస్ట్రేలియాలో భారత సంతతి ప్రజలు రెండో అతిపెద్ద ప్రవాస సమాజంగా ఉండగా.. 2021 జనాభా లెక్కల ప్రకారం అక్కడ దాదాపు 9.76 లక్షల మంది భారత మూలాలు ఉన్నవారు నివసిస్తున్నారు. అలాగే, లక్షలాది మంది భారతీయ విద్యార్థులు ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న నేపథ్యంలో ఈ మార్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

## ప్రస్తుతానికి ఇరాన్‌పై దాడి లేదు
# డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

అమెరికా ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై తక్షణ సైనిక దాడుల విషయంలో తాత్కాలికంగా వెనక్కి తగ్గుతున్నట్లు ఆయన సంకేతాలిచ్చారు. అయితే, ఈ వివాదాన్ని దౌత్యపరమైన ఒప్పందం ద్వారా పరిష్కరించాలా? లేక సైనిక చర్యతో ముగింపు పలకాలా? అనే అంశంపై ఇంకా ఎటువంటి తుది నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. దీంతో యుద్ధ మేఘాలు ప్రస్తుతానికి కొంతమేర తొలగినప్పటికీ, అటు దౌత్యపరమైన, ఇటు సైనికపరమైన అవకాశాలు రెండూ అందుబాటులోనే ఉన్నట్లు స్పష్టమవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష చర్చలు నిలిచిపోయినప్పటికీ, ఖతార్, పాకిస్థాన్ వంటి దేశాల మధ్యవర్తిత్వంతో దౌత్యపరమైన సంప్రదింపులు సాగుతున్నట్లు ఇరాన్ వర్గాలు వెల్లడించాయి. అయితే, అమెరికా విధించిన షరతులను ఇరాన్ తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలను చల్లార్చేందుకు ఖతార్, పాకిస్థాన్ ప్రతినిధులు ఇరాన్‌లో పర్యటిస్తున్నారు.ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద ప్రస్తుతం తీవ్ర ఉద్విగ్న పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా తన నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేస్తే, జలసంధిని తిరిగి తెరిచేందుకు తాము సిద్ధమని ఇరాన్ రాయబారి సంకేతాలు పంపినట్లు సమాచారం. అయితే, ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌కు అనుబంధంగా ఉన్న మీడియా ఈ వార్తలను

# ఢిల్లీ నార్త్ బ్లాక్‌లో అగ్నిప్రమాదం

దేశ రాజధాని ఢిల్లీలోని కీలక ప్రభుత్వ భవనం నార్త్ బ్లాక్‌లో సోమవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. భవనం పైకప్పుపై ఉన్న ఏసీ యూనిట్ వద్ద షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం. దీంతో అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. నార్త్ బ్లాక్ సమీపంలో దట్టమైన పొగలు కనిపించడంతో ఆ ప్రాంతంలో కలకలం రేగింది. రాజ్యసభ సభ్యుడు మిలింద్ దేవ్‌రా పార్లమెంటుకు వెళ్తుండగా భవనం వెనుక వైపు నుంచి పొగలు వస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. దీంతో అగ్నిప్రమాదంపై సమాచారం వేగంగా వ్యాపించింది. సమాచారం అందుకున్న ఢిల్లీ అగ్నిమాపక శాఖ ఆరు ఫైర్ ఇంజిన్లను ఘటనా స్థలానికి పంపించింది. భవనం పైకప్పుపై మరమ్మతు పనులు జరుగుతున్న సమయంలో విద్యుత్ తీగలకు మంటలు అంటుకున్నట్లు అధికారులు తెలిపినట్లు




వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఏసీ యూనిట్‌కు సంబంధించిన పరికరాల వద్ద మంటలు చెలరేగినట్లు మరికొన్ని కథనాల ద్వారా తెలుస్తోంది. నార్త్ బ్లాక్‌లో కేంద్ర హోంశాఖ, ఆర్థిక శాఖ సహా కీలక ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఈ భవనం పార్లమెంటుకు సమీపంలో ఉండటంతో ఘటనపై ఆసక్తి నెలకొంది. అయితే మంటలను అదుపులోకి తీసుకున్నట్లు తాజా సమాచారం వెల్లడించింది. ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా? ఆస్తి నష్టం ఎంత జరిగింది? అనే వివరాలు వెంటనే అందుబాటులోకి రాలేదు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

*** అర్హులైన పట్టభద్రులు నవంబర్ 6లోగా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి**

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి 70 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు ఎంతో ఆశతో తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పిస్తున్నందున అధికారులు వాటికి ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు పంపించామని, వారంలోగా పరిష్కారానికి చర్యలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తీసుకున్న చర్యలను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని, అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంతకుమారి, వివిధ శాఖల అధికారులు



పాల్గొన్నారు.

*** పట్టభద్రుల ఓటరు నమోదుకు నవంబరు 6 తుది గడువు**

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితా పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌శర్మ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 2023 నవంబరు 1 నాటికి కనీసం మూడేళ్ల ముందే గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత పూర్తి చేసినవారు నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. అర్హులు ఫారం 18 ద్వారా నవంబరు 6లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో "ceotelangana.nic.in" (https://ceotelangana.nic.in) వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేవారు ఫారం18తోపాటు డిగ్రీ సర్టిఫికెట్ స్వీయ ధ్రువీకరణ ప్రతిని, నిబంధనల ప్రకారం ధ్రువీకరణతో సంబంధిత సహాయ ఓటరు నమోదు అధికారి లేదా నియమిత అధికారులకు సమర్పించాలన్నారు.సింగరేణి, జెన్‌కోతోపాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తమ కుటుంబాల్లోని అర్హులైన పట్టభద్రులను కూడా ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఓటర్ల తుది జాబితాను డిసెంబరు 30న ప్రచురించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు నిర్దేశిత గడువులోగా దరఖాస్తు చేసుకుని ఓటరు జాబితాలో పేరు నమోదయ్యేలా చూసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# రైతులు మద్దతు ధర కంటే తక్కువకు ధాన్యం అమ్ముకోవద్దు

*** హుస్నాబాద్‌లో మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్, ప్రజా స్ఫూర్తి :హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతిరెడ్డి, సుధాకర్, ఆర్డీవో రామ్మూర్తి, కౌన్సిలర్లు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం హుస్నాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.రైతులు పండించిన ధాన్యం, పత్తిని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో నేటి నుంచి 136 కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. కొనుగోళ్ల సమయంలో తూకంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ఎంత ధాన్యం వచ్చినా, ఎంత పత్తి వచ్చినా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రస్తుత సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం తగ్గడంతో ధాన్యానికి డిమాండ్ పెరిగిందని మంత్రి తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వ్యాపారులు నేరుగా కల్లాల వద్దకు వస్తున్నారని అయితే రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అర్నాబ్ ఎఫెక్ట్.. పాపికొండలు విహారయాత్రకు బ్రేక్

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్నాబ్' తుపాను హెచ్చరికల నేపథ్యంలో, పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాపికొండల విహారయాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈరోజు నుంచి గోదావరి నదిలో పర్యాటక బోట్ల రాకపోకలను పూర్తిగా రద్దు చేస్తూ రంపచోడవరం సబ్‌కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. తుపాను ప్రభావంతో గోదావరి పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రాజమండ్రి, భద్రాచలం తదితర ప్రాంతాల నుంచి సర్వీసులు నడిపే సుమారు 16 పర్యాటక బోట్లను నిలిపివేశారు. గతంలో గోదావరికి వచ్చిన భారీ వరదల కారణంగా సుమారు 70 రోజుల పాటు నిలిచిపోయిన పాపికొండల యాత్ర, కేవలం రెండు వారాల క్రితమే తిరిగి ప్రారంభమైంది. అప్పుడే పర్యాటకుల రాక కూడా పుంజుకుంటోంది. ఆదివారం ఒక్కరోజే మూడు బోట్లలో దాదాపు 199 మంది పర్యాటకులు పాపికొండల అందాలను వీక్షించారు. ఇంతలోనే తుఫాన్ ముప్పు రావడంతో యాత్రకు మరోసారి బ్రేక్ పడింది. తుపాన్ ప్రభావం పూర్తిగా తగ్గిన తర్వాత, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారితేనే బోటింగ్ సేవలను పునరుద్ధరిస్తామని అధికారులు స్పష్టం చేశారు. పర్యాటకులు ప్రస్తుతానికి గోదావరి నదీ ప్రాంతాలకు రావొద్దని సూచించారు.

# జీఎస్‌టీ రీఫండ్: విమానయాన సంస్థలకు భారీ ఊరట

విమాన ప్రయాణాలు రద్దయితే జీఎస్‌టీ రిఫండ్ పొందే అంశంపై జీఎస్‌టీ అపిలేట్ ట్రైబ్యునల్ (జీఎస్‌టాట్) ఎర్నాకుళం బెంచ్ ఒక కీలక తీర్పును వెలువరించింది. కొవిడ్ 19 సమయంలో రద్దయిన విమాన టికెట్లపై చెల్లించిన పన్నును ఎయిర్‌లైన్ కంపెనీలు రిఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చని స్పష్టం చేసింది. ఈ మేరకు సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు అనుకూలంగా అక్టోబర్ 16న ట్రిబ్యునల్ తీర్పునిచ్చింది. కొవిడ్ నిబంధనల కారణంగా అక్టోబర్ 2019 నుంచి మార్చి 2021 మధ్య కాలంలో పలు సింగపూర్ ఎయిర్‌లైన్స్ విమానాలు రద్దయ్యాయి. దీంతో ఆయా టికెట్లకు సంబంధించి ప్రయాణికులకు టికెట్ ఛార్జీలతో పాటు పూర్తి జీఎస్‌టీ మొత్తాన్ని ఎయిర్‌లైన్ వెనక్కి ఇచ్చేసింది. ఆ తర్వాత తాను ప్రభుత్వానికి చెల్లించిన రూ. 45.92 లక్షల జీఎస్‌టీ నిధులను రిఫండ్ చేయాలని ఎయిర్‌లైన్ దరఖాస్తు చేసుకోగా పన్ను అధికారులు తిరస్కరించారు. అయితే, ప్రయాణికులపై భారం పడకుండా తాము తీసుకున్న చర్యలను పేర్కొంటూ స్పష్టమైన సాక్ష్యాలతో ఎయిర్‌లైన్ సంస్థ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది. పరిశీలించిన జీఎస్‌టాట్.. అధికారుల నిర్ణయాన్ని తోసిపుచ్చింది. జీఎస్‌టీ మొత్తాన్ని వడ్డీ సహా రెండు వారాల్లోగా ఎయిర్‌లైన్‌కు చెల్లించాలని అధికారులను ఆదేశించింది.

*** ప్రయాణికులకు నేరుగా రిఫండ్ వస్తుందా?**

ఈ తీర్పు ఎయిర్‌లైన్ కంపెనీలకు ప్రభుత్వం నుంచి పన్ను తిరిగి పొందే హక్కుకు సంబంధించినది. కాబట్టి ప్రయాణికులకు దీనివల్ల కొత్తగా లేదా అదనంగా ఆటోమేటిక్‌గా ఎలాంటి రిఫండ్ రాదు. ఇందులో రెండు అంశాలున్నాయి.ప్రయాణికుల రిఫండ్: విమానం రద్దు అయినప్పుడు ఎయిర్‌లైన్ కంపెనీ టికెట్ ధరతో పాటు జీఎస్‌టీని కూడా కలిపి ప్రయాణికుడికి ముందే రిఫండ్ చేయాలి. ఎయిర్‌లైన్ జీఎస్‌టీ క్లెయిమ్: అలా ప్రయాణికుడికి తిరిగి ఇచ్చేసిన జీఎస్‌టీ మొత్తాన్ని ఎయిర్‌లైన్ సంస్థ ప్రభుత్వం నుంచి క్లెయిమ్ చేసుకుంటుంది.

*** ఫ్లైట్ రద్దయితే ప్రయాణికులు ఏం చేయాలి?**

మార్చి 26, 2026 నుంచి అమల్లోకి వచ్చిన డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కొత్త రిఫండ్ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం విమాన సంస్థలు రీఫండ్ మొత్తం, దాని పూర్తి బ్రేకప్‌ను ప్రయాణికులకు స్పష్టంగా వెల్లడించాలి. పత్రాలు భద్రపరుచుకోవాలి: టికెట్, పేమెంట్ రసీదులు, క్యాన్సిలేషన్ కన్ఫర్మేషన్ లేఖలను భద్రంగా ఉంచుకోవాలి. ఏజెంట్ బుకింగ్స్: ట్రావెల్ ఏజెంట్ ద్వారా టికెట్ బుక్ చేసినప్పటికీ, రిఫండ్ బాధ్యత పూర్తిగా విమాన సంస్థదే. తక్కువ రిఫండ్ వస్తే: ఎయిర్‌లైన్ ఇచ్చిన రీఫండ్ మొత్తంలో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే వెంటనే సదరు విమాన సంస్థ లేదా బుకింగ్ ప్లాట్‌ఫామ్‌తో సంప్రదించాలి.

# భారీగా తగ్గిన మలేరియా టీకా ధర.. 10 లక్షల మంది పిల్లలకు రక్షణ!

మలేరియా మహమ్మారి నుంచి చిన్నారులను రక్షించేందుకు భారత్ బయోటెక్ కీలక ముందడుగు వేసింది. అంతర్జాతీయ సంస్థలు 'గవి', 'యునిసెఫ్'తో కలిసి మలేరియా వ్యాక్సిన్ ధరను దాదాపు 40 శాతం తగ్గించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో ప్రస్తుతం ఒక్క డోసుకు 9.30 యూరోలుగా ఉన్న ధర 5.50 యూరోలకు తగ్గనుంది. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.600 లోపే ఉంటుంది. ఈ తగ్గింపు 2027 ప్రారంభం నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో 20272029 మధ్య చిన్నారుల టీకా కార్యక్రమాలకు దాదాపు 50 మిలియన్ డాలర్లు అదా కానున్నాయి. ఈ నిధులతో మరో 10 లక్షల మంది పిల్లలకు మలేరియా వ్యాక్సిన్ అందించవచ్చని అంచనా.

**మలేరియా వ్యాక్సిన్ 'మాస్కివాక్'**

భారత్ బయోటెక్ ఈ వ్యాక్సిన్‌ను 'మాస్కివాక్' పేరుతో తయారు చేస్తోంది. దీని అసలు పేరు ఆర్‌టీఎస్, ఎస్/ఏఎస్01. జీఎస్‌కే, పాత్ సంస్థలు, వాటి భాగస్వాములు అభివృద్ధి చేసిన ఈ వ్యాక్సిన్‌ను 2021లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) చిన్నారుల్లో మలేరియా నివారణ కోసం విస్తృత వినియోగానికి సిఫారసు చేసింది. ప్రస్తుతం దీని తయారీ బాధ్యతలను జీఎస్‌కే నుంచి భారత్ బయోటెక్‌కు బదిలీ చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, మరిన్ని దేశాలకు వ్యాక్సిన్ అందుబాటులోకి తీసుకురావడం దీని ప్రధాన లక్ష్యం.

**నాలుగు డోసులు తీసుకుంటే..**

ఈ వ్యాక్సిన్‌ను నాలుగు డోసుల కోర్సుగా ఇస్తారు. మలేరియా వ్యాప్తి కాలానుగుణంగా ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సరైన సమయంలో నాలుగు డోసులు తీసుకుంటే మలేరియా కేసులు సుమారు 75 శాతం తగ్గే అవకాశం ఉందని యునిసెఫ్ తెలిపింది.

## కోర్టు.. న్యాయవాదుల సమస్యలపై పనిచేయాలి

* తడక మోహన్




చౌటుప్పల్,ప్రజాస్ఫూర్తి:స్థానికంగా కోర్టులోని సమస్యలు..న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై కోర్టు కమిటీ పని చేయాలని తడక మోహన్ ఐలూ జిల్లా ఉపాధ్యక్షుడు పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం కోర్టు ఆవరణలో తాడూరి పరమేష్ అధ్యక్షతన సోమవారం చౌటుప్పల్ కోర్టు కమిటీ ప్రధమ మహాసభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తడక మోహన్ హాజరై మాట్లాడారు. చౌటుప్పల్ లజ కోర్టు కాంప్లెక్స్ నూతన భవన నిర్మాణాన్ని వెంటనే చేపట్టి,పూర్తి చేయాలని కోరారు. జూనియర్ న్యాయవాదులకు రూ.10వేల స్టైఫండ్ ఇవ్వాలని, 2019సంవత్సరం తర్వాత న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు. ఈ నెల 31న భువనగిరిలో జరిగే జిల్లా రెండవ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. చౌటుప్పల్ కోర్ట్ కమిటీ గౌరవ అధ్యక్షునిగా ఊడుగు శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షునిగా జెల్ల రమేష్, ఉపాధ్యక్షునిగా పి భరత్ చంద్ర, ప్రధాన కార్యదర్శిగా ఎండి ఖయ్యూం పాషా, సహాయ కార్యదర్శిగా పి కిరణ్, కోశాధికారిగా చామట్ల జంగయ్య, కార్యవర్గ సభ్యులుగా అవ్వారు చేతన్, ఏ శంకర్, దాచేపల్లి చంద్రబాబులను ఎన్నుకున్నారు.

## జీవ మనుగడతోనే మానవ మనుగడ సాధ్యం

* బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి: జీవ మనుగడతోనే మానవ మనుగడ సాధ్యమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. బ్లూ ఓసియన్ ప్రాజెక్ట్ లో భాగంగా జీడిమెట్ల డివిజన్ వెన్నెల గడ్డ చెరువు సుందరీకరణ పనులను చేపడుతున్న "అసెజ్ వావో" సంస్థ ప్రతినిధులు సోమవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బ్లూ ఓసియన్ ప్రాజెక్ట్ లో భాగంగా చెరువుల సుందరీకరణతో పాటుగా పర్యావరణ పరిరక్షణకై చేపడుతున్న చర్యలను ఎమ్మెల్యే కి తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో అందరి భాగస్వామ్యం అవసరమన్నారు. చెరువులకు పూర్వ వైభవం తెచ్చేలా "అసెజ్ వావో" సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో జెస్సీ తెలంగాణ సంస్థ ప్రతినిధులు కృపాకర్, ఆశిష్, మహేంద్ర, శిరీష, రోషిణి తదితరులు పాల్గొన్నారు.

## "ఉర్స్ ఈ షరీఫ్" వాల్ పోస్టర్ ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి:చింతల్ డివిజన్ హెచ్ఎంటీ కాలనీ హజ్రత్ జిందా షా మదార్ దర్గాలో ఈనెల 29వ తేదీ నుంచి 30 వ తేది వరకు నిర్వహించనున్న "ఉర్స్ ఈ షరీఫ్" వాల్ పోస్టర్ ను సోమవారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ ప్రెసిడెంట్ ఎం.డి.అబ్దుల్ ఖాదర్, ఎండి.రియాజ్, ఎస్.కే.బాబుమియా, ఎస్.కె అలీ, షేక్ చాంద్, ఎస్.కె. తాజ్, బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ హుస్సేన్, ఫిరోజ్, మన్సూర్ అలీ, ఎండి. యూసుఫ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మంజూరునగర్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా మహా చండీ హోమం



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): మంజూరునగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మహా చండీ హోమం సోమవారం భక్తిశ్రద్ధలతో, వేదమంత్రోచ్ఛారణల నడుమ వైభవంగా ప్రారంభమైంది. హోమ కార్యక్రమంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమానికి ఆలయ ధర్మకర్త గంద్ర జ్యోతి వెంకట రమణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. హోమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో సరైనా గుణపాఠం చెప్పేలా
# నాయకులు, కార్యకర్తలు పనిచేయాలి

* బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్




కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : ఓటు ప్రాముఖ్యతను యువతకు తెలియజేసి పట్టభద్రుల ఎన్నికల్లో సరైనా గుణపాఠం చెప్పేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు.సోమవారం సీఎంసీ దుండిగల్ సర్కిల్ పరిధి గండిమైసమ్మ (డి.పోచంపల్లి) లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికను పురస్కరించుకొని నిర్వహించిన అవగాహన సదస్సుకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, ఎమ్మెల్సీ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు లు ముఖ్యఅతిథులుగా హాజరై గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ల నమోదు కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించాల్సిన విధివిధానాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఇళ్లలోని పట్టభద్రులతో పాటు కాలనీ, డివిజన్ తో పాటు పరిచయం ఉన్న ప్రతి ఒక్కరి ఇళ్లలో పట్టభద్రులను గుర్తించి ఓటర్ నమోదు చేపించాలన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల నమోదు ప్రక్రియ మొదట మన ఇంటి నుంచి ప్రారంభమవ్వాలన్నారు.గతంలో ఓట్లు వేసిన పట్టభద్రులు కూడా తిరిగి ఓటర్ నమోదును చేపించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వాన్ని తిరిగి 70 శాతం మంది ప్రజలు కోరుకుంటున్నారని, ఎన్నికలెప్పుడు వస్తాయి, కేసీఆర్ ని మళ్లీ ముఖ్యమంత్రి ఎప్పుడూ చేస్తామని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. నేడు ప్రభుత్వ వైఫల్యాలు, పాలనలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, యువతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్న తీరును ప్రజలకు వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయానికి కృషిచేయాలన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపులో మంచి మెజారిటీ కుత్బుల్లాపూర్ నుంచి సాధించేలా నాయకులు, కార్యకర్తలకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది




భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి):ఘనపురం మండల పరిధిలోని భూపాలపల్లి కెటిపీపీలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్-327 (ఐఎన్టీయూసీ అనుబంధం) 73వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గంద్ర సత్యనారాయణ రావు కార్మికులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కీలక కార్మిక చట్టాలను తీసుకొచ్చిందని పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కార్మికుల సంక్షేమానికి విశేష కృషి చేసి, ఎనిమిది గంటల పని విధానం అమలుకు మార్గం సుగమం చేశారని తెలిపారు. జెన్‌కో, సింగరేణి, ఆర్టీసీతో పాటు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కులు, సంక్షేమాన్ని కాపాడేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని తెలిపారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఐఎన్టీయూసీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, ఐఎన్టీయూసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, టీజీజెన్కో విద్యుత్ ఉద్యోగులు, ఆర్టిజన్లు, కాంట్రాక్ట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారుల తప్పిదాలతో రైతులు కోట్లు నష్టపోయారు

* రైతులకు మాయమాటలు చెప్పి భూముల్ని పంజాబ్ కంపెని కి కట్టబెట్టారు
* రాంటేక్ లో రెవిన్యూ గ్రామ సభలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



ప్రజాస్ఫూర్తి, భైంసా : అప్పట్లో రెవెన్యూ అధికారుల తప్పిదాలు నియోజకవర్గం లో వేలాది మంది రైతులకు శాపమైందని, వారి నిర్లక్ష్యం మూలంగా రైతులు కోట్లాది రూపాయలు నష్టపోయారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని రామ్ టెక్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలో ఆయన మాట్లాడారు. అప్పట్లో కొందరు దుష్టశక్తులు వారి స్వలాభం కోసం రైతులకు మాయమాటలు చెప్పి నియోజకవర్గంలో వందలాది ఎకరాల రైతుల భూములను పంజాబ్ కంపెనీకి అప్పజెప్పడం జరిగిందన్నారు. ఇప్పటికీ వారు నియోజకవర్గంలో ఉన్నారని వారి మాయ మాటలతో రైతులకు కోట్లాది నష్టం జరిగిందని, ఇకనైనా మోసగాళ్ల మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు.పంజాబ్ కంపెనీకి ఒక గ్రామంలో రైతు రెండు ఎకరాలు అమ్మితే ఆ సర్వే నంబర్ లో ఉన్న భూములు అన్ని,రెవెన్యూ అధికారులు నిషేధిత జాబితాలో చేర్చి రైతుకు తీరని అన్యాయం చేశారన్నారు.తానూరు, ముధోల్ మండలాల్లో వందలాది మంది రైతులు 15 సంవత్సరాలుగా వారికి స్వంతగా భూమి ఉన్నప్పటికీ రైతుబంధు, రైతు బీమా,బ్యాంకు రుణం, ఇతర పథకాలకు నోచుకోలేక వ్యవసాయం చేసే రైతు కంటతడి పెట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అప్పట్లో బి ఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఇక్కడి పాలకులు పట్టించుకోకపోవడంతో భూమిని నమ్ముకున్న రైతుకు అన్యాయం జరిగిందన్నారు. రాంటేక్ గ్రామంలో రైతులు పంజాబ్ కంపెనీకి 37 ఎకరాల 20 గుంటల భూమి అమ్మితే 295 ఎకరాలు నిషేధిత జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. అదేవిధంగా వెంకటాపూర్ గ్రామంలో 35 ఎకరాల భూమి అమ్మితే 152 ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో చేర్చి 152 మంది రైతులకు ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు. ఈ లెక్కన రైతుబంధు రైతులకు అందక రెండు గ్రామాలకు కలిపి రైతులు 3 కోట్ల 60 లక్షల రూపాయలు నష్టపోవడం జరిగిందన్నారు. ఇలా తానూర్ మండలంలో వేలాది ఎకరాల్లో ఇదే పరిస్థితి ఉందని రైతులు 100 కోట్ల వరకు నష్టపోవడం జరిగిందని, అప్పటి పాలకులు, కొందరు దుష్టశక్తుల మూలంగా ఈ పరిస్థితి తలెత్తిందన్నారు.ఇకనైనా మేమున్నామంటూ మాయమాటలు చెప్పే వారిని దగ్గరకు రానీయ వద్దన్నారు.తాను రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడడంతో ప్రభుత్వం బాధిత గ్రామాల్లో గ్రామ రెవెన్యూ సభల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. రైతుకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని, నిషేధిత జాబితా నుంచి రైతుల భూములను తొలగిస్తామన్నారు. అంతకుముందు రామ్ టెక్ సర్పంచ్ గంగాధర్, సీనియర్ నాయకులు నర్సా గౌడ్ తో పాటు పలువురు మాట్లాడుతూ సమస్యను తాము ఎమ్మెల్యే పటేల్ దృష్టికి తీసుకుపోవడంతో, ఆయన ప్రత్యేక దృష్టి సారించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. గ్రామ సభల్లో ఆయా గ్రామాల సర్పంచ్ తో ముదొల్ తహసీల్దార్ శ్రీలత, పాటు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.




## నాలుగోసారి అయ్యప్ప మహా పాదయాత్రకు శ్రీకారం

* బాసర నుంచి శబరిమలకు అయ్యప్ప మహా పాదయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాస్ఫూర్తి, భైంసా :నిర్మల్ జిల్లా బాసర లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ బాసర నుంచి శబరిమల అయ్యప్ప స్వామి మహా పాదయాత్ర అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఇందూర్ (నిర్మల్, నిజామాబాద్) ఆధ్వర్యంలో సునీల్ దత్ గురుస్వామి నేతృత్వంలో పాదయాత్ర ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర నాలుగోసారి విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఎలినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి,అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి రైతుల కష్టాలు తొలగిపోవాలని కోరారు ,ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మోల్ల దత్తాత్రి, బీజేవైఏమ్ నాయకులు కొండా సాయి ప్రసాద్ గౌడ్, ప్రజాప్రతినిధులు, మండల సీనియర్ నాయకులు, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

* భూపాలపల్లిలో పోలీసుల బైక్ ర్యాలీ



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సోమవారం భూపాలపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమైంది. అదనపు ఎస్పీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి జయశంకర్ సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. వారి ధైర్యసాహసాలు, అంకితభావం ప్రతి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవలందించడమే వారికి అందించే నిజమైన నివాళి అని తెలిపారు. దేశసేవ, ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఆర్ఐలు రత్నం, సంతోష్, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి రామాయణం మానవాళికి మార్గదర్శకం

* జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.



జనగామ,ప్రజాస్ఫూర్తి : జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగ తుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీ కి మహర్షి జయంతిని ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వాల్మీకి మహర్షి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి, పూలమాలలు సమర్పించి నివాళుల ర్పించారు. వాల్మీకి మహర్షి ఆది కవి గా ప్రసిద్ధి చెందారని, ఆయన రచించిన రా మాయణం మానవ జీవితానికి మార్గద ర్శక మని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షా లోమ్, ఆర్టీఏ సభ్యులు చిలువేరు అభి గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎన్.ఎల్.నరసింహారావు,వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంగర్ల మల్లేష్ ,కార్యదర్శి వెంకటేష్, సీనియర్ పాత్రికే యులు కన్నా పరశురాములు, కురుమ సం ఘం ప్రధాన కార్యదర్శి జయ మల్లే శం, టికేవీఎస్ వైస్ ప్రెసిడెంట్ అభినాష్, వివిధ కుల సంఘాల ప్రతి నిధులు, జిల్లా అధికారులు, ఐడీఓసీ సిబ్బంది, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించాలి

: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావా ణి కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. జిల్లా కలెక్టర్ సందీప్ కు మార్ ఝా,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్‌తో కలిసి ప్రజల నుంచి 375 అర్జీలను స్వీకరించారు. వివిధ సమస్య లపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికా రులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి అర్జీల ను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని, ప్రజా సమ స్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొ న్నారు.

# ఆదికవి వాల్మీకి మహర్షి ప్రతి ఒక్కరికీ ఆదర్శం

*** రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి: కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి జీవిత విశేషాలను స్మరిస్తూ, రామాయణాన్ని రచించి ప్రపంచానికి నీతి, ధర్మం, మానవీయ విలువలను చాటిచెప్పిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం, ఆయన సాధించిన పరివర్తన ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, డిప్యూటీ కలెక్టర్లు కృతిక, సాత్విక్ ,జిల్లా బీసీ సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి,ఎస్ సి కార్పొరేషన్ ఈ.డి శ్యాంసుందర్, కలెక్టరేట్ ఏ.ఓ అంజి రెడ్డి,వివిధ కుల సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

*** జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



భువనగిరి ,ప్రజాస్ఫూర్తి: కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 127 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 65, సర్వే ల్యాండ్స్ 13, హౌసింగ్ 10,వైద్య ఆరోగ్య శాఖ 6, పంచాయతీ 5,ఉపాధి కల్పన 4, జిల్లా పరిషత్ 4,మున్సిపాలిటీ 3, వ్యవసాయ శాఖ 2,ఇరిగేషన్ 2, ఎల్.డి.యం, సివిల్ సప్లై, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ,మైన్స్,మెడికల్ కాలేజీ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,విద్య, విద్యుత్, ఆర్ అండ్ బి, ఆర్టీసీ,డి.ఎల్.పి.ఓ, శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, డిప్యూటీ కలెక్టర్లు కృతిక, సాత్విక్,జెడ్పీ సీఈఓ శోభా రాణి, హౌసింగ్ పీడీ అలివేలు ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డిని కలిసిన అల్లాడి నరసింహారావు



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :ఖమ్మం నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డిని వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ అల్లాడి నరసింహారావు . ఈ సందర్భంగా అల్లాడి నరసింహారావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సర్వోత్తమ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో హనుమాన్ ఏజెన్సీస్ ప్రారంభం

ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా:ఖమ్మం నగరంలోని బురహాన్ పురం, హనుమాన్ టెంపుల్ వెనుక, అజిత నిలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ ఏజెన్సీస్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. గత 25 సంవత్సరాలుగా ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న అజిత ఎలక్ట్రికల్ & ఎంటర్ ప్రైజెస్ అధినేత మద్దికుంట రంగారెడ్డి ఆధ్వర్యంలో ఈ నూతన సంస్థను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార & పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మద్దికుంట రంగారెడ్డి వంటి వ్యాపారవేత్తలు నాణ్యమైన సేవలతో ఖమ్మం జిల్లాలో మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. నూతనంగా ప్రారంభించిన హనుమాన్ ఏజెన్సీస్ ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు, మెరుగైన సేవలు ప్రజలకు అందుతాయని ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవ వేడుకకు ఆత్మీయ అతిథులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, పెద్ద ఎత్తున ఎలక్ట్రీషియన్స్ సోదరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వచ్చిన అతిథులందరికీ నిర్వాహకులు మద్దికుంట రంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ఎంతో కోలాహలంగా, ఘనంగా జరిగిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# మంత్రి కోమటిరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

- **పానగల్ ఛాయా సోమేశ్వరాలయానికి రూ.20 కోట్లు మంజూరు చేయించిన మంత్రి.**
- **ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఛాయా సోమేశ్వర ఆలయ కమిటీ**



ప్రజాస్ఫూర్తి,నల్లగొండ: నల్లగొండ పట్టణ సమీపంలోని చారిత్రాత్మక పానగల్ ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులు మంజూరు చేయించడంలో కృషి చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ కమిటీ చైర్మన్ కోడదల ఎల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం పానగల్లోని ఛాయా సోమేశ్వరాలయం ప్రాంగణంలో మంత్రి కోమటిరెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. అంతకుముందు ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేరుమీద ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 1వ డివిజన్ కార్పొరేటర్ ఆట్లకుంట్ల నాగరాజు, ఛాయా సోమేశ్వర ఆలయ చైర్మన్ కోడదల ఎల్లయ్య లు మాట్లాడుతూ శతాబ్దాల చరిత్ర కలిగిన ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు కావడం సంతోషకరమని, ఈ నిధులతో ఆలయానికి మరింత గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.12వ శతాబ్దం కుందూరు చోళుల కాలంలో నిర్మించిన ఆలయ చారిత్రక ప్రాధాన్యతను, ప్రాచీన నిర్మాణాల విశిష్టతను కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టడం ఎంతో ముఖ్యమని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్ రెడ్డి వెంకట్ రెడ్డి, గుండగోని యాదయ్య గౌడ్, గురజాల నరేందర్, గుండగోని శ్రీనివాస్ గౌడ్, బుర్రి యాదయ్య, కొమ్ము జానీ యాదవ్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కొప్పు ప్రవీణ్, కొప్పు సత్తయ్య, గండికోట సాగర్, హరి శంకర్, జంపాల శంకర్, హర్ష, తక్కెళ్ళ బన్నీ, ఆలయ అర్చకులు ఉదయ్ కుమార్, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దతు ధర ఉండేందుకు నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

*** జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**



ప్రజాస్ఫూర్తి. నల్లగొండ: ఈ ఖరీఫ్ లో ధాన్యం పండించిన రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ కోరారు. ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు వెళ్లాలని , డిమాండ్ ఉన్న పంటలు సాగు చేస్తే గిట్టుబాటు ధర పొందడమే కాకుండా, అధిక లాభాలను అర్జించవచ్చని అన్నారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2026ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ లో గ్రేడ్ ఏ ధాన్యానికి 2461/రూపాయలు,కామన్ వెరైటీకి 2441/రూపాయలు మద్దతు ధర ప్రకటించిందని, సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నదని ,రైతులు ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు తాలు,తరుగు, చెత్త,మట్టిపెళ్ళలు,దుమ్ము పంటివి లేకుండా, 17 శాతం లోపు తేమ తో నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు .ఈ ఖరీఫ్ లో జిల్లాలో సన్న ,దొడ్డు రకాలు కలిపి 6 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు వచ్చేందుకు అవకాశం ఉందని అంచనా వేసినట్లు తెలిపారు.ఖరీఫ్ ధాన్యం సేకరణకు జిల్లాలో 399 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని,కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశామని , సన్నధాన్యం పండించిన రైతులు మద్దతు ధరతో పాటు, బోనస్ పొందేందుకు ప్రతి కొనుగోలు కేంద్రంలో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి రైతులు తెచ్చే సన్నధాన్యం వెరైటీలను విశ్లేషించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. రైతులు ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు వైపు వెళ్లాలని , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల రైతులు సమిష్టి వ్యవసాయం చేసి వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలైన కూరగాయలు, ఉద్యాన పంటలు,ఆరుతడి పంటలు సాగు చేయాలని, డిమాండ్ ఉన్న పంటలు సాగు చేస్తే లాభాలు అధికంగా వస్తాయన్నారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ఖరీఫ్ మాదిరిగానే ఈ ఖరీఫ్ లో రాష్ట్రప్రభుత్వం రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తుందన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, ఆదర్శ రైతు రామిరెడ్డి,ఇతర రైతులు మాట్లాడారు. నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా సహకార అధికారి మమత, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ హైమావతి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- **మందోళ్ళగూడెం, ఎస్ లింగోటం, నేలపట్ల, అంకిరెడ్డి గూడెం, నక్కలగూడెం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**
- **చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**



చౌటుప్పల్,ప్రజాస్ఫూర్తి: రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి.. ధాన్యం అమ్మి మోసపోవద్దని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండలం పిఎసిఎస్ ఆధ్వర్యంలో మందోళ్ళగూడెం, ఎస్ లింగోటం, నేలపట్ల, అంకిరెడ్డి గూడెం, నక్కల గూడెం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార అధికారికి కె నాగార్జున, పిఎసిఎస్ చైర్మన్ ఈడ్దుల మస్తాన్ బాబులతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోరైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి ధాన్య మమ్మీ మోసపోవద్దన్నారు. రైతులు తమ ధాన్యంలో తాలు, రాళ్లు లేకుండా శుభ్రం చేసుకొని, దాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పర్నె శివారెడ్డి, డైరెక్టర్లు బొబ్బిళ్ళ రాజేందర్, సుర్కంటి లక్ష్మమ్మ, జక్కిడి వెంకట్ రెడ్డి, నల్ల నరేందర్ రెడ్డి, రావుల స్వామి, గుర్రం మనోహర్ రెడ్డి, మల్కాపురం సుగుణమ్మ, మేకల దేవేందర్ రెడ్డి, బత్తుల శ్రీహరి, ఆయా గ్రామాల సర్పంచులు తంగేళ్ల వెంకటేశం, గంగాపురం వసంత నగేష్ గౌడ్, భీమిడి ప్రదీప్ జి, సుర్వి మల్లేష్ గౌడ్, ఉపసర్పంచ్ లు పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, సురకంటి శ్రీధర్ రెడ్డి, బాతరాజు ధనుంజయ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, ఢిల్లీ చంద్రకళ, మాజీ ఎంపీటీసీ బారుగు కృష్ణారెడ్డి, చెన్నగోని వెంకటేశం, మాజీ పిఎసిఎస్ చైర్మన్ లు వెలగ రాజశేఖర్ రెడ్డి, చెన్నగోని అంజయ్య గౌడ్, ఏఈవో శంకర్, జిపివో వెంకటరత్నం, కార్యదర్శి రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండల కేంద్రంలో జిల్లా బిజెపి అధ్యక్షురాలు పుట్టినరోజు వేడుకలు



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి. గరిడేపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీలతా రెడ్డి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని,భవిష్యత్తులో పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.పార్టీ బలోపేతానికి ఆమె అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. అభిమానులు , నాయకుల కోలాహలం.ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సోమయ్య గౌడ్ , ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి రాజు, సీనియర్ నాయకులు రావుల ఆంజనేయులు గౌడ్ , మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు, యువమోర్చా మండల అధ్యక్షులు తెల్లగొర్ల వీరబాబు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మాలోత్ నరసింహ నాయక్ పార్టీకి చెందిన వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నీటి సంరక్షణ.. ప్రతి ఒక్కరి బాధ్యత

- **ఎల్ నినో పై 14, 16వ వార్డుల ప్రజలకు అవగాహన సదస్సు**
- **కౌన్సిలర్లు ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, బత్తుల జయమ్మ దాసు**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రతి ఒక్కరూ తమ తమ బాధ్యతగా నీటిని సంరక్షించాలని 14వ వార్డు కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసులు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 14వ వార్డులోని పిబి గార్డెన్స్ లో ఎల్ నినో పై 14, 16వార్డు ప్రజలకు సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎల్ నినో ప్రభావిత పరిస్థితులు, త్రాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం మెరుగుపరచడం ఇతర సదుపాయాలపై ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా 14వ వార్డు కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసులు మాట్లాడుతూ ఎల్ నినో తీవ్ర ప్రభావంతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి, నీటి కష్టాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, ఆర్పో అంజయ్య, వార్డు అధికారి కిరణ్, బిల్లు కలెక్టర్ వెంకటేష్, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ డైరెక్టర్ పర్కాల రవి గౌడ్, ఊడుగు నర్సింహ, నాగిరెడ్డి, ఆర్పీలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీకి ఆశయాలు సమాజానికి స్ఫూర్తిదాయకం



జయశంకర్ భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి): మహర్షి వాల్మీకి జీవితం, ఆయన రచించిన రామాయణం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకల్లో ఆయన, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదికవి వాల్మీకి రచించిన రామాయణం ధర్మం, సత్యం, న్యాయం, నైతిక విలువలను చాటిచెప్పిందన్నారు. వాల్మీకి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మంచి ఆలోచనలు, ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలన్నారు.కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి జీవితం కరుణ, దయ, ప్రేమ, సహనం వంటి మానవీయ విలువలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి ఇందిర, వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, పట్టణ అధ్యక్షుడు మేకల కనకయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి కృతజ్ఞతలు తెలిపారు.

# చౌటుప్పల్ సీఐగా దేవిరెడ్డి సతీష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

- **చౌటుప్పల్ రూరల్ సీఐగా మన్మధ కుమార్ బాధ్యతల స్వీకరణ**




చౌటుప్పల్,ప్రజాస్ఫూర్తి: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ రూరల్ సీఐ దేవిరెడ్డి సతీష్ రెడ్డి బదిలీపై చౌటుప్పల్ సిఐగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ సిఐ దేవిరెడ్డి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ బదిలీపై చౌటుప్పల్ రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు.

# ఖమ్మంలో ఘనంగా ఇళయరాజా మ్యూజికల్ నైట్

* **మధురమైన గానంతో అలరించిన గాయకులు**
* **సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసిన స్వరాల వేడుక**




ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా:ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జెస్సికా మెలోడీస్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాస్ట్రో ఇళయరాజా మ్యూజికల్ నైట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. సంగీత ప్రియులను అలరించే లక్ష్యంతో నిర్వహించిన ఈ సంగీత విభావరి ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగింది. ఇళయరాజా స్వరపరిచిన అద్భుతమైన పాటలు, మధురమైన సంగీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంగీతం మనసుకు ఆనందాన్ని, ఆత్మకు ప్రశాంతతను అందిస్తుందనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఖమ్మం నగరంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకులు బి.వి. రెడ్డి, కీర్తన, మనోరమ, నాగస్వర్ణ, క్రాంతి, ఉయ్యాల శేఖర్, సందీప్, కొమ్ము రమేష్, కుటుంబరావు, కుమారి పావని, శ్రీనివాస్ పంజాల తదితరులు పాల్గొని తమ అద్భుతమైన గానంతో ప్రేక్షకులను అలరించారు. ఇళయరాజా సంగీత దర్శకత్వంలో రూపొందిన చిరస్మరణీయమైన గీతాలను గాయకులు తమ స్వరాలతో ఆలపించి సంగీత అభిమానులను మంత్రముగ్ధులను చేశారు. గాయకుల ప్రతిభ, సంగీత బృందం సమన్వయం, ప్రేక్షకుల ఉత్సాహం కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి.జెస్సికా మెలోడీస్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంగీత వేడుకకు ఎంఎస్ ఈవెంట్స్ ఖమ్మం ప్రత్యేక సహకారం అందించింది. సంగీత ప్రియులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇళయరాజా సంగీతంలోని మధురిమను మరోసారి ప్రేక్షకుల హృదయాల్లో నిలిపిన ఈ మ్యూజికల్ నైట్ ఖమ్మం నగరంలో చిరస్మరణీయమైన సంగీత కార్యక్రమంగా నిలిచింది. ఇలాంటి సంగీత కార్యక్రమాలు భవిష్యత్తులోనూ నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## బహుజన రాజ్యాధికారమే టీఆర్పీ లక్ష్యం

* **మొగుళ్లపల్లిలో టీఆర్పీ జెండా గద్దె ఆవిష్కరణ**




భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి): బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రాజకీయ రాజ్యాధికారం సాధించే వరకు నిరంతర పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అన్నారు. మొగుళ్లపల్లి మండలంలో పార్టీ జెండా గద్దెను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, తెలంగాణలోని ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేసి, గ్రామ కమిటీలను బలోపేతం చేస్తామన్నారు. బహుజన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాజకీయ చైతన్యం కల్పిస్తామని తెలిపారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీ రాజ్యాధికార సాధనకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార పాదయాత్ర భూపాలపల్లి జిల్లాకు చేరుకునేలోగా ప్రతి గ్రామంలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేసి, పాదయాత్రకు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గండు కరుణాకర్, పింగిడి శంకరయ్య, జినుకల శ్రీను, మామిడి శ్రీకాంత్, సామల చంద్రశేఖర్, మడే సంతోష్, వైద్య లక్ష్మణ్, మండల నాయకులు గుణికంటి విష్ణు, ఇటుకల ప్రకాష్, రాజేందర్, లక్ష్మణ్, ఇటుకల రాధిక, రవికుమార్‌తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ జిఎఫ్ క్రికెట్ పోటీలకు శ్రీ నలంద విద్యార్థి వరుణ్ ఎంపిక

* **వరుణ్ ను అభినందించిన సీఈవో చైతన్య**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :లక్ష్మీదేవిపల్లి లో గల శ్రీ నలంద కాలేజీ విద్యార్థి రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 క్రికెట్ పోటీలకు శ్రీ నలంద విద్యాసంస్థకు చెందిన విద్యార్థి వరుణ్ క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం పట్ల నలంద విద్యాసంస్థల సీఈవో చైతన్య వరుణ్ ను అభినందిస్తూ మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ తన ప్రతిభ, పట్టుదలతో క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని ,చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం గర్వకారణమని, వరుణ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో రమేష్ పాల్గొన్నారు .

## జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి):మహర్షి వాల్మీకి బోధనలు నైతిక విలువలకు మార్గదర్శకమని అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రామాయణ మహాకావ్యాన్ని రచించిన ఆదికవి వాల్మీకి భారతీయ సంస్కృతి, సాహిత్యంలో విశిష్ట స్థానం కలిగి ఉన్నారని పేర్కొన్నారు. ఆయన బోధనలను ఆదర్శంగా తీసుకొని సత్యం, ధర్మం, న్యాయం, మానవతా విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐలు సంతోష్, రత్నం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశుభ్రత లక్ష్యంగా కార్పొరేషన్లో స్పెషల్ డ్రైవ్

* **మేయర్ మూడ్ గణేష్**



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరిచేందుకు సమగ్ర కార్యాచరణతో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ప్రారంభించినట్లు మేయర్ మూడ్ గణేష్ తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ పరిధిలోని అన్ని డివిజన్లలో సోమవారం క్షేత్రస్థాయిలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు డివిజన్లలో పర్యటించి పనుల పురోగతిని సమీక్షించిన అనంతరం మేయర్ మాట్లాడుతూ నగర ప్రజారోగ్యాన్ని కాపాడటంలో శానిటేషన్ విభాగం పనితీరు అత్యంత కీలకమని, బస్తీలు, వీధుల్లో నిల్వ ఉన్న చెత్త చెదారాన్ని వెంటనే తొలగించాలని ఆదేశించారు.ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధుల్లో పేరుకుపోయిన ముళ్లపొదలను పూర్తిగా తొలగించి రోడ్లను శుభ్రంగా ఉంచాలని సూచించారు. మురుగునీరు నిలవకుండా నిరంతరం కాల్వల్లో పూడికతీత పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కాల్వలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టొద్దని, కాల్వలను ఆక్రమిస్తే ఉపేక్షించేదిలేదన్నారు.వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తగా పారిశుధ్య పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేటర్ లతో పాటు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాసర ఐఐఐటిలో నీటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు

* **జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



ప్రజాస్ఫూర్తి, భైంసా :బాసర ఐఐఐటి (ఆర్జియుకేటీ)లో విద్యార్థులకు నీటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బాసర ఐఐఐటిను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఐఐఐటి లో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది కలిపి పదివేల మంది వరకు ఉంటారని, వారికి తాగునీరు, రోజువారి అవసరాల నిమిత్తం ప్రతి రోజూ దాదాపు 15 లక్షల లీటర్ల వరకు నీరు కావాలని అన్నారు. గోదావరి నది వద్ద ప్రత్యేకంగా ఐఐఐటి కోసం 60 హెచ్ పి సామర్థ్యం గల మూడు మోటార్లు అందుబాటులో ఉండగా, వాటిలో ప్రస్తుతం ఒకటి పూర్తిస్థాయిలో పని చేయగా, రెండు పనిచేయడం లేదని అన్నారు. ఈ విషయం తమ దృష్టికి రాగానే రెండు మోటార్ల మరమ్మత్తుల కొరకు 8 లక్షల రూపాయలను కేటాయించినట్లు వివరించారు.ఇప్పటికే సంబంధిత సాంకేతిక నిపుణుల బృందం ఇంటెక్ వెల్ ను సందర్శించిందని తెలిపారు. పది రోజుల్లోనే రెండు మోటార్లను బాగు చేసి నీటి సరఫరాకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న ఒక మోటారు దాదాపు రోజుకు 25 లక్షల లీటర్లను సరఫరా చేయగలదని వివరించారు. ఈ నీరు ఐఐఐటి రోజువారీ అవసరాలకు సరిపోతుందని చెప్పారు.పెరుగుతున్న నీటి అవసరాలు, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మరొక నూతన మోటార్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఐఐఐటి అవసరాలకు ఇంకనూ నీరు అవసరమైతే రోజుకు 10 లక్షల లీటర్ల నీటిని సరఫరా చేయగలిగే సామర్థ్యం ఉన్న గ్రామపంచాయతీ ఇంటెక్ వెల్ నుంచి 1.3 నుంచి 1.5 ఎంఎల్‌డి నీటిని అందిస్తామని అన్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు.ఐఐఐటి ప్రాంగణంలో 29 ఎకరాల విస్తీర్ణంలో నీటి నిల్వ కుంట అందుబాటులో ఉందని, దాని ద్వారా కూడా ఐఐఐటి అవసరాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుతం ఆ కుంటను శుభ్రం చేసి మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం నీటి అవసరాలకు ఎటువంటి ఇబ్బందులు లేవని, విద్యార్థులకు రెండు, మూడు రోజుల్లోనే భౌతిక తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంటనే భౌతిక తరగతులు ప్రారంభించేలా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు రోజువారి నీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. నీరు తగినంత లభ్యంగా ఉందని, నీటి సరఫరా లోనే కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, ఇబ్బందులను తొలగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు గోదావరి నది వద్ద గల ఐఐఐటికి నీటిని సరఫరా చేసే ఇంటెక్ వెల్ ను పరిశీలించారు. నీటి సరఫరా కు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు మోటార్లకు అవసరమైన పరికరాలను తెప్పించి, వీలైనంత త్వరగా మరమ్మతులను పూర్తిచేయాలని అన్నారు. ఆ తర్వాత ఐఐఐటి ప్రాంగణంలోని నీటి కుంటను, పంపు హౌస్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, గ్రిడ్ డిఈఈ, ఈఈ లు రాజేశ్వర్ రావు రాఘవేంద్ర రెడ్డి, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపిడివో దేవేందర్ రెడ్డి, ఐఐఐటి డీన్ లు మహేష్, విఠల్, విద్యార్థి సంక్షేమ అధికారి నాగరాజు, సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీ వర్షా లు కురిసే అవకాశం

* **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఖమ్మం జిల్లాలో రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత వాతావరణ శాఖ అక్టోబర్ 25న జారీ చేసిన వాతావరణ బులెటిన్ ప్రకారం ఈ నెల 27న జిల్లాలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 28న జిల్లాలో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలతో పాటు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిందని పేర్కొన్నారు. అక్టోబర్ 29న కూడా అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు.వర్షాల నేపథ్యంలో రైతులు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

* **ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని, చెట్ల క్రింద, విద్యుత్ స్తంభాల సమీపంలో ఆశ్రయం పొందరాదని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలు, జిల్లా యంత్రాంగం జారీ చేసే సూచనలను ప్రజలు, రైతులు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కొమరం భీం ఆశయ సాధన కై పాటు పడుదాం



ప్రజాస్ఫూర్తి ,జన్నారం: జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కులకై విరోచితంగా పోరాడి అసువులు బాసిన గోండు వీరుడు ఆదివాసీల ఆరాధ దైవం కొమరం భీమ్ ఆశయ సాధనకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు కృషి చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ తాళ్లపల్లి రాజేశ్వర్ అన్నారు. సోమవారం రోజున జన్నారం మండలంలోని ఇందన్ పల్లి చౌరస్తాలో గల కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ ఆనాడు ఆదివాసులు భూమి కోసం బానిసత్వ విముక్తి కోసం ఎదుర్కొంటున్న సమస్యలపై ఆదివాసి వీరుడు ఆదివాసీల హక్కుల కొరకు చేసిన పోరాటం మరువలేనిదన్నారు.కొమరం భీమ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జాడి గంగాధర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జేఏసీ జిల్లా నాయకులు మూల భాస్కర్ గౌడ్ ఎంఎస్ఎఫ్ మండల ఇన్చార్జి కొండకూరి ప్రభుదాస్ నేతకాని సంఘం మందల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్ రాష్ట్ర నాయకులు మోతే పురుషోత్తం, ఎఎంసి వైస్ చైర్మన్ సయ్యద్ ఫసివుల్లా, ఏఎంసీ డైరెక్టర్ సోనేరావు, ఇందనపల్లి, కలమడుగు మాజీ గ్రామ అధ్యక్షులు చుంచు నరసయ్య,బండ శ్రీకాంత్, రాము,ఆదివాసి గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

* **జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి,భైంసా :భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం బాసర మండలంలోని మధాపూర్ గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత అధికారుల నుంచి గ్రామంలో చేపట్టిన రీసర్వే గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, సర్వే శాఖల సిబ్బంది తప్పనిసరి క్షేత్రస్థాయి సర్వే సమయంలో అందుబాటులో ఉండాలన్నారు. సర్వే నిర్వహణకు సంబంధించిన రైతులకు సమాచారం ముందుగానే అందించాలన్నారు. సంబంధిత కమతాల రైతులంతా సర్వే సమయంలో అందుబాటులో ఉండేలా చూడాలని వివరించారు. సర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు.ఈ పరిశీలనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపిడివో దేవేందర్ రెడ్డి, రెవెన్యూ, సర్వే అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

* **సింగరేణి ఏరియా ఇన్‌ఛార్జి జీఎం డి. శ్యామ్ సుందర్**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా ఇన్‌ఛార్జి జీఎం డి. శ్యామ్ సుందర్ పిలుపునిచ్చారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు-2026లో భాగంగా సోమవారం భూపాలపల్లి ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కరపత్రాలను ఆవిష్కరించి, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని, నిబంధనలను పాటిస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం జ్యోతి, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ టి. పోషమల్లు, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తండాలో సందడి పట్టభద్రులకు దిశానిర్దేశం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వీరారం తండా సోమవారం సందడిగా మారింది.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత,ప్రజలు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు మాట్లాడుతూ,తండాల్లో విద్యావంతుల సంఖ్య రోజురోజుకూ పెరగడం శుభపరిణామమని అన్నారు.ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును నమోదు చేసుకోవడం ద్వారా,తమ గొంతును శాసన మండలిలో వినిపించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఓటు నమోదు అనేది సాధారణ ఓటుకు భిన్నమని,దీనికి ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హులైన పట్టభద్రులు డిగ్రీ సర్టిఫికెట్,ఆధార్ కార్డు,చిరునామా నిరూపణ పత్రాలతో గడువులోగా నమోదు చేసుకోవాలని కోరారు.ఈ విషయంలో ఎవరికైనా సందేహాలు ఉంటే,తమను సంప్రదించాలని తెలిపారు. .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్లు సుధా మోహన్,రాము, మాజీ శనిగపురం సర్పంచ్ రాజు, వెన్నమల్ల అజయ్ కుమార్,అంబాల శివకుమార్,డీఆర్ తోట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి బాటలో పయనించి ప్రజాసేవకు అంకితం కావాలి

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి తన తండ్రి బాటలో పయనిస్తూ ప్రజా సేవ కు అంకితం కావాలని పలువురు నాయకులు అన్నారు. వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా తనయుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లోని ఆయన నివాసంలో సోమవారం, నాయకులు, అభిమానులు, బంధువులు, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెద్దిరెడ్డి రాజా వారసత్వాన్ని పునికి పుచ్చుకొని వారిలాగా అందరికీ అందుబాటులో ఉంటూ భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొంది




ప్రజాసేవలో నిమగ్నం కావాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తిమాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటానని, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆత్మీయులకు, అభిమానులకు, నాయకులు,కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలుగు వెంకన్న, రాష్ట్ర కాంగ్రెస్ విభాగం ఓబీసీ వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్, ప్రముఖ వైద్యులు కౌన్సిలర్ డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు నేరెళ్ల మధు గౌడ్, షేక్ మీరా, గుడిపూడి వెంకటేశ్వర్లు, పెద్దిరెడ్డి గణేష్, యామ ప్రభాకర్, అప్పం శ్రీనివాస్ రావు, నిమ్మల వెంకన్న, తండు శ్రీనివాస్ గౌడ్, పిల్లల రమేష్ నాయుడు, వల్దాస్ దేవేందర్, పెద్దిరెడ్డి రేయాన్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు

## కోవిడ్ వారియర్స్‌ను విస్మరించడం బాధాకరం: కీర్తి రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి): కోవిడ్ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన ఎన్హెచ్ఎం ఉద్యోగులు నేడు తమ హక్కుల కోసం సమ్మె చేయాల్సి రావడం బాధాకరమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. ఎన్హెచ్ఎం ఉద్యోగుల నిరవధిక సమ్మెకు ఆమె బీజేపీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు.కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రాష్ట్రంలోని 17 వేల మంది ఎన్హెచ్ఎం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎరుకల గణపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేశెట్టి గోపాల్, అర్బన్ అధ్యక్షుడు గీస సంపత్, టేకుమట్ల మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్, నాయకులు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28వ తేదీన టేకు కలప బహిరంగ వేలం



ప్రజాస్ఫూర్తి ,జన్నారం:జన్నారం డివిజన్లో ఉన్న ప్రభుత్వ కడప డిపోలో ఈ నెల 28వ తేదీ టేకు కలప బహిరంగ వేలం వేయనున్నట్లు స్థానిక ఎఫ్ డి ఓ రామ్మోహన్ పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 23వ తేదీ న నిర్వహించవలసిన బహిరంగ వేలంపాటను కొన్ని అనివార్య కారణాలవలన ఈనెల 23వ తేదీ ( బుధవారం ) రోజున నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. మన ప్రాంతానికి చెందిన నాణ్యమైన టేకు కలపను తక్కువ ధరలో కొనుగోలు చేసుకునే సువర్ణ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు, ఫర్నిచర్ తయారీ, నిర్మాణ పనులు, కలప ఆధారిత పరిశ్రమల కోసం, కొనుగోలు చేయాలనుకునే కొనుగోలుదారులు, వ్యాపారస్తులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఈనెల 29 న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

* **సకాలంలో అందరూ హాజరు కావాలి**
* **ఎంపీడీవో ఉమర్ షరీఫ్**



ప్రజాస్ఫూర్తి ,జన్నారం:మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 29వ తేదీ ( గురువారం ) రోజు న నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అబివృద్ధి అధికారి ఉమర్ షరీఫ్ సోమవారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈనెల 29 గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఉదయం 1130 గంటలకు సమావేశం ప్రారంబించడం జరుగుతుందని, ఈ సమావేశంలో ప్రభుత్వ నియమనిబందనల ప్రకారం పలు కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు, శాఖలకు సంబంధించిన సర్పంచులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన తెలిపారు.

## గరిడేపల్లి మండల పాస్టర్ ఫేలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి: గరిడేపల్లి మండల కేంద్రము లో ని గుండాలమ్మ మెట్టు లో గల పాస్టర్ జాకబ్ చర్చి లో గరిడేపెల్లి మండల పాస్టర్ ఫేలోషిప్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గరిడేపల్లి మండలం లో గల 32 గ్రామాలనుండి దైవ సేవకులు హాజరయ్యారు.అందరి అభిప్రాయం మేరకు మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన గరిడేపల్లి మండల పాస్టర్ ఫేలోషిప్ కమిటీ చైర్మన్.యం బెంజమిన్,గౌరవ అధ్యక్షులు.యం జాకబ్,అధ్యక్షులు ఎ రమేష్ ,ఉపాధ్యక్షులు.ఎల్ జాన్ వెస్లీ ,జనరల్ సెక్రటరీ.సీహెచ్.ఐజాక్ న్యూటన్,ట్రెజర్.యం విజయ్,సహాయ కొశాది కారి.యెహన్ కోత్తగూడెం,గౌరవ సలహాదారులు ,యం మత్తయి,కె జె ఉదయ్ బాబు ,వి లాజర్,యస్ శ్రీను,కార్యవర్గ సభ్యులు యం డేవిడ్ ఆనంద్. నతానియేల్ ఇమ్మానియేల్, సైదులు ఎన్నికైనారు.క్రైస్తవుల అభివృద్ధి కై అహర్నిశలు కృషి చేస్తామని నూతన కమిటీ తెలియచెశారు.ఈ కార్యక్రమం లో దైవ సేవకులు ఎ నరేష్,ప్రసాద్, ఇశ్రాయేల్, దేవదానం, మదు, రాజు, అనంతు, సైదులు,ఎ ప్రవీణ్, ఎ అశోక్, యేసు పాదం తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

* **మలిదశ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరంరెడ్డి శంబిరెడ్డి**



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వమని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ మలిదశ ఉద్యమకారులను అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సూర్యాపేట జిల్లా మలిదశ ఉద్యమకారుల సంఘం ప్రధాన కార్యదర్శి వీరం రెడ్డి శంబిరెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాదులోసీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇస్తానన్న హామీలను నెరవేర్చకపోవడంతో సీఎం ఇల్లు ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన ఉద్యమకారులను హౌస్ అరెస్ట్ చేశారు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు

## ఒకే ఇంట్లో ఇద్దరు వైద్యులు మరిపెడలో అభినందనల వెల్లువ

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:ఒకే కుటుంబంలో ఇద్దరు కుమార్తెలు వైద్య రంగంలోకి ప్రవేశించడం పట్ల మరిపెడలో హర్షం వ్యక్తమైంది. ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థినికి సోమవారం ఘనంగా సన్మానించారు. మరిపెడలోని పీపీఎల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో, ఖమ్మం జిల్లా వైరా మండలం,కె.జి. సిరిపురం గ్రామానికి చెందిన కవి, రచయిత ఐనాల సైదులు జానకి దంపతుల చిన్న కుమార్తె ఐనాల సాయి లిఖితను సన్మానించారు. ఇటీవల వెలువడిన నీట్ 2026 ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన ఆమె, హైదరాబాద్ రామంతాపూర్ లోని జె.ఎస్.పి.ఎస్ ప్రభుత్వ హోమియోపతి



వైద్య కళాశాలలో సీటు సాధించింది. ముఖ్య అతిథిగా హాజరైన పీపీఎల్ రాష్ట్ర రిసోర్స్ పర్సన్ ఐనాల పరశురాములు మాట్లాడుతూ,వైద్య వృత్తి ఒక సేవ అని, ఉన్నత చదువులు చదివి పేదలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ దంపతుల పెద్ద కుమార్తె ఐనాల సౌగంధి యశస్విని ప్రస్తుతం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతోంది.అక్కాచెల్లెళ్లు ఇద్దరూ సాంఘిక సంక్షేమ గురుకులంలో చదివి, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో సీట్లు సాధించడం గర్వకారణమని అన్నారు.ఐనాల సైదులు ముదిగొండ గురుకుల కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఐనాల సైదులు,జానకి, పీపీఎల్ జోనల్ నాయకులు మిడతపల్లి జగన్, నాయకులు మట్టే మధు, బల్లెం ఎల్లయ్య, నవత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో కదలిక రెండు కీలక అంశాలపై చేర్చ

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐసీసీ పరిశీలకులు వేగి వెంకటేశ్వర్లు, టీపీసీసీ పరిశీలకులు దుద్దిళ్ల శ్రీనుబాబు, మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రు నాయక్, డీసీసీ అధ్యక్షురాలు డా. భూక్యా ఉమా మురళీ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "ఓటు బచావో దేశ్ బచావో" నినాదంతో శ్రేణులు ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా




నమోదు చేయించడంలో కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని,ప్రతి మండలంలో ఓటరు జాబితాలను పరిశీలించాలని సూచించారు.ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో కరువు నివారణకు ముందస్తు చర్యలు అవసరమని చర్చించారు.వర్షపు నీటిని ఒడిసిపట్టడం, చెరువులు,కుంటల సంరక్షణ,భూగర్భ జలాల పెంపు, నీటి వృథాను అరికట్టడం, అందుబాటులో ఉన్న నీటికి అనుగుణంగా రైతులు పంట ప్రణాళిక వేసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్లు గూగులోత్ జ్యోతి రమేష్ నాయక్, బానోత్ సునీత, మండల,పట్టణ,బ్లాక్‌కాంగ్రెస్‌అధ్యక్షులు, వైస్ చైర్మన్లు.డీసీసీ సభ్యులు,ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

* **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా:ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.ప్రజావాణికి వచ్చే ప్రతి



ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించాలని, సమస్యకు సంబంధించిన వివరాలను నిర్ధారించుకుని నిబంధనల మేరకు పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం చేయకుండా, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 69 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో భూ భారతి 26,ఇందిరమ్మ ఇండ్లు 07,పెన్షన్ 01,ఇతర 35 మొత్తం 69 అందాయన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి

* **ఫిర్యాదుదారుల సమస్యలను నేరుగా విన్న జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా:ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదుపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు,ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి, ఆయా సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా,



విచారణ పురోగతిని బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని స్పష్టం చేశారు.వృద్ధుల పట్ల నిర్లక్ష్యం, వేధింపులకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. వృద్ధుల సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించి,వారిఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎస్పీ సూచించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.

## కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించాలని సాంస్కృతిక సేన కళాకారులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కి విజ్ఞప్తి చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కళాకారులు మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు కల్పించి,సారధి కళాకారులతో పాటు కళనే నమ్ముకుని జీవనం గడుపుతున్న సాంస్కృతిక సేన జిల్లా కమిటీ సభ్యులకు ప్రభుత్వ కార్యక్రమాల్లో అవకాశం కల్పించాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో టిపిసిసి సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు, కుమార్,తడకమల పరశురాం,కందుకూరి రవి,సంపతి విష్ణు, గట్టు సతీష్, కొమ్ము ఆంజనేయులు, ఎర్ర రాధిక,రానింగు సరస్వతి, పోతరాజు సురేష్, వనగండ్ల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలి

* **తహసీల్దార్‌కు భారతీయ కిసాన్ సంఘ్ వినతి**



మేడ్చల్,(ప్రజాస్ఫూర్తి): రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రతి రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మన్యాల వెంకటరెడ్డి పాల్గొని రైతుల సమస్యలను తహసీల్దార్‌కు వివరించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.

## కళాజాత బృందాలతో అవగాహన కార్యక్రమం




ప్రజాస్ఫూర్తి ,జన్నారం:జన్నారం మండలంలోని తపాలాపూర్, మహమ్మదాబాద్ గ్రామాలలో సోమవారం రోజున స్థానిక ఎఫ్ డి ఓ రామ్మోహన్ ఆదేశాల మేరకు అటవీ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో అడవుల సంరక్షణ వన్యప్రాణుల సంరక్షణ, అడవులు వన్యప్రాణులు, మానవుని మనుగడలో వాటి ప్రాముఖ్యత గురించి గ్రామ ప్రజలకు కళాజాత బృందాల ద్వారా అవగాహన కార్యక్రమం కల్పించారు గ్రామ ప్రజలతో అడవులను, వన్యప్రాణులను సంరక్షిస్తామని, కలప అక్రమ రవాణా చేయమని వన్యప్రాణులను వేటాడమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అటవీశాఖ సిబ్బంది వారు మాట్లాడుతూ మానవుని మనుగడకు అడవులు వన్యప్రాణులు ఎంతో దోహదం చేస్తాయని, అక్రమంగా కలప రవాణా చేసిన, వన్యప్రాణులను వేటాడిన వారి పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ లు భగవంతురావు, హతహుల్ల, ఎఫ్ బి ఓ లు అనిత, కృష్ణమూర్తి, తపాలాపూర్, మహమ్మదాబాద్ గ్రామాల సర్పంచులు ప్రజలు, అటవీ శాఖ సిబ్బంది మరియు బేస్ క్యాంప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులతో కిటకిటలాడిన కలెక్టరేట్



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం లో వేగం పెంచాలని, బ్యాక్ లాగ్ ఖాళీల నివేదికను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు కె.అనిల్ కుమార్,పురుషోత్తం,డీఆర్ఓ నాగలక్ష్మి,డీఆర్డీఓ పీడీ మధుసూదన రాజు,అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని, బ్యాక్ లాగ్ వేకెన్సీల వివరాలను తక్షణమే అందించాలన్నారు. ఎల్ నినో నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని, వసతి గృహాల నిర్వహణ, కార్యాలయ హాజరు, పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.సోమవారం జిల్లా వ్యాప్తంగా 134 దరఖాస్తులు వచ్చాయి..ఈ కార్యక్రమంలో న్యాయ సేవా సంస్థ ప్రతినిధి,జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, పరిపాలన అధికారి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేవూరి వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఒంటెద్దు



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి: మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు రేవూరి వీరస్వామి తండ్రి రేవూరి వెంకటయ్య ఐదు రోజుల క్రితం మృతి చెందారు. సోమవారం విషయం తెలుసుకున్న హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి గ్రామానికి వెళ్లి వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రేవూరి వీరస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, నేరేడుచర్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చందమల్ల జయబాబు, హుజూర్‌నగర్ మాజీ మార్కెట్ డైరెక్టర్ పిడమర్తి అంజి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు చల్ల నాగయ్య, సీనియర్ నాయకులు దేవరం సైదిరెడ్డి,నూకల వెంకటరెడ్డి,రెడబోతు శ్రీనివాస్‌రెడ్డి,రేవూరి సైదులు, రేవూరి నవీన్, రేవూరి నాగబాబు, రేవూరి నాగేంద్రబాబు, కుంభజడ నవీన్, గోళ్ల వీరయ్య, అమరబోయిన వీరయ్య, ఠాగూర్, నిమ్మల వీరస్వామి, నిమ్మల శ్రీను, పిట్ట మురళి, చిలక సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత 36వ రైతు మహాసభలు జయప్రదం చేయండి



గరిడేపల్లి ప్రజాస్ఫూర్తి. వీరతెలంగాణ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండలో జరిగే అఖిలభారత 36వ రైతు మహాసభలు జయప్రదం చేయండి గరిడేపల్లి కీతవారిగూడెం గ్రామంలో సుందరి భిక్షమయ్య భవన్లో బి అర్జున్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నవంబర్ 15 నుండి 18 వరకు వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలో నెట్ ఎందుకు కేంద్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం దేశ స్వతంత్రాన్ని సర్వభూము మతాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉన్నదని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కె యాకూబ్ అన్నారు దీనికి వ్యతిరేకంగా వ్యవసాయ రంగం రక్షణ కోసం ఏఐఏస్కే నిరంతరం ఉద్యమాలు సాగిస్తున్నదని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక మూడో చట్టాలకు వ్యతిరేకంగా పెద్దయ్యే వరకు జరిగిన సంబరశీల పోరాటంలో ఏఐకేఎస్ కీలకపాత్ర పోషించిందని అన్నారు ఢిల్లీలో రైతు ఉద్యమాన్ని ఇరవైపు చేసే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు కోసం ఐక్య పోరాటాలు నడుపుతున్నదని అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ ప్రవహిత కరుణకు వ్యవసాయ రంగం కార్పొరేట్ కర్ణకు వ్యతిరేకంగా రైతులను సమీకరించి పోరాటం చేస్తున్నారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో బీడు భూములకు సాగునీరు అందించే ప్రాజెక్టుల కోసం పూడు భూములకు పట్టాలు కౌలు రైతులకు న్యాయం చేయాలని కొంత రుణాలు అందించాలని కోరారు నీటికీ రుణమాఫీ కాక రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు ఈ మహాసభల జయప్రదానికి విరిగా విరాళాలు ఇచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య రైతు సంఘం నాయకులు మండల కార్యదర్శి ఎనాల సోమయ్య అధ్యక్షులు రాయిరాల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ సుశీల మరో మాజీ ఎంపిటిసి జుట్టుకొండ కలమ్మ దోసపాటి భిక్షం అంబటి బిక్షం దోసపాటి సుధాకర్ మండవ సైదులు గుండెబోయిన సముద్రం రాము పాల్గొన్నారు

## విద్యార్థుల్లో విలువల పెంపొందింపే లక్ష్యంగా
# 'పరివర్తన్' కార్యక్రమం

*** ఈ నెల 28 న ఐఎంసిటిఎఫ్ ఆధ్వర్యంలో సదస్సు**

ప్రజాస్ఫూర్తి: ఐఎంసిటిఎఫ్ ఆధ్వర్యంలో పరివర్తన్' కార్యక్రమం ఈ నెల 28 బుధవారం నగరం లో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే కుటుంబ విలువలు, పర్యావరణ పరిరక్షణ, నీటి ప్రాముఖ్యత, ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు, పౌర బాధ్యత, సమానత్వం, స్వదేశీ భావన వంటి విలువలపై అవగాహన పెంపొందించేందుకు ఇనిషియేటివ్ ఫర్ మోరల్ అండ్ కల్చరల్ ట్రైనింగ్ ఫౌండేషన్ (ఇంక్టఫ్) ఆధ్వర్యంలో 'పరివర్తన్' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని రాజ్ భవన్ స్కూల్ సమీపంలోని సంస్కృతి ఆడిటోరియంలో జరగనున్నది. తరగతి గదిలోనే రోజువారీ బోధనలో భాగంగా విలువలను విద్యార్థులకు అందించడం, చిన్నచిన్న కార్యక్రమాల ద్వారా వారి ఆలోచనా విధానం, ప్రవర్తనలో సానుకూల మార్పు తీసుకురావడం వంటి అంశాలపై పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల , పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లతో పాటు విద్యా భారతి దక్షిణ మధ్య క్షేతం ప్రధాన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి ముఖ్య వక్తగా పాల్గొంటారు. ఈ సందర్భంగా "విలువల అధారిత విద్యకు' సంబందించిన పుస్తకాలను ఆవిష్కరించనున్నారు. హైదరాబాద్ నగరంలోని పాఠశాలల కరస్పాండెంట్లు, యాజమాన్యాలు, ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యక్రమ కన్వీనర్ లు రామేశ్వర్ రెడ్డి, ఆంజనేయులు, నర్సింహులు గౌడ్, వినోద్ జాదవ్ లు తెలిపారు.

# బస్టాండ్,రైల్వే స్టేషన్ లో పోలీసుల తనిఖీలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :పట్టణంలో నేరాల నియంత్రణ,ప్రజల భద్రతను పటిష్టం చేసేందుకు జిల్లా పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. బస్టాండ్లు,రైల్వే స్టేషన్లతో పాటు రద్దీ ప్రాంతాల్లో మెరుపు తనిఖీలు నిర్వహించారు. మహబూబాబాద్ టౌన్ సీఐ రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆధునిక ఫింగర్ ప్రింట్ పరికరాన్ని ఉపయోగించి అనుమానాస్పద వ్యక్తుల వివరాలను పరిశీలించారు. గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు,పాత నేరస్థుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు,వారి ప్రస్తుత కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రాంతాల్లో దొంగతనాలు,చైన్ స్నాచింగ్ లు, జేబు దొంగతనాలు, ఇతర ఆస్తి సంబంధిత నేరాలను అరికట్టేందుకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులను గుర్తించి, వారి వివరాలను సేకరించి చట్ట ప్రకారం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు తిరిగి నేరాలకు పాల్పడకుండా నిరోధించడం, నేర ప్రణాళికలను ముందుగానే గుర్తించడం,ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని సీఐ తెలిపారు. ప్రజలు తమ చుట్టుపక్కల అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, దేశానికి వెన్నెముకైన అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాలా అండగా నిలుస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించి రైతులకు కల్పిస్తున్న మద్దతు ధర, మార్కెట్‌లో కొనసాగుతున్న కొనుగోళ్లు, ఐదు రూపాయల భోజన సదుపాయాలను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్‌కు భారీగా పరిధాన్యం వచ్చినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.3,000కు పైగా ధర లభిస్తున్న నేపథ్యంలో రైతులకు మెరుగైన ధర అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, మార్కెట్ కమిటీ కార్యదర్శి యండి ఫసియోదీన్ ముక్రం, ఐఎన్‌టీయూసీ కార్యదర్శి గౌస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపర్తి నాగరాజు, సర్పంగ్ కిరణ్, అనంతుల నవీన్, షేక్ గౌస్ పాషా, రావుల రమేష్, బూర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటలకు అవసరమైన నీరు అందించేందుకు చర్యలు

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



ప్రజాస్ఫూర్తి,భైంసా :రైతుల పంటలకు అవసరమైన సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సోమవారం సాయంత్రం మామడ మండలం పొన్కల్ సదర్మాట్ బ్యారేజీ, ఖానాపూర్ మండలం మేడంపల్లి సదర్మాట్, కడెం మండలం కొత్త మద్దిపడగ, పాత మద్దిపడగ గ్రామాల్లోని చివరి ఆయకట్టు పంటలను పరిశీలించారు. ముందుగా మామడ మండలం పొన్కల్ వద్ద గల సదర్మాట్ ప్రాజెక్టును పరిశీలించారు. సంబంధిత అధికారుల నుంచి ప్రాజెక్టుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రాజెక్టుకు సంబంధించి పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం, ప్రస్తుత నీటి నిల్వ వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆ తర్వాత ఖానాపూర్ మండలం మేడంపల్లి గ్రామం వద్ద సదర్మాట్ ప్రాంతాన్ని పరిశీలించారు. సదర్మాట్ ప్రస్తుత పరిస్థితిని చూశారు. అనంతరం కడెం మండలం కొత్త మద్దిపడగ, పాత మద్దిపడగ గ్రామాల్లో చివరి ఆయకట్టు రైతుల పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సదర్మాట్ బ్యారేజీలో ప్రస్తుతం ఒక టిఎంసి నీరు అందుబాటులో ఉందని, రైతుల పంటలు కోతల దశకు చేరుకున్నాయని, లభ్యంగా ఉన్న నీటిని రైతుల పంటలకు అవసరమైన మేరకు అందిస్తామన్నారు. ఫ్లోరిన్ సమస్య లేని ప్రాంతాన్ని గుర్తించి, బోర్ వెల్ వేయించి నీటిని అందిస్తామని తెలిపారు. ఈ పర్యటనల్లో నీటిపారుదల శాఖ ఈఈ ప్రవీణ్, డిఈ సురేందర్, తహసిల్దార్లు శ్రీనివాస్, సుజాత, ఖాజా మొయినుద్దీన్, ఎంపీడీవోలు విజయ్ కుమార్, సునీత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో చండీయాగం



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి : హుస్నాబాద్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో లోక కల్యాణం కోసం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 18వ చండీయాగం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండాలని మంత్రి అమ్మవారిని ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఎలాంటి అవరోధాలు లేకుండా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రతి పౌర్ణమి రోజున హుస్నాబాద్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మహా చండీయాగం, ప్రతి అమావాస్య రోజున కొత్తకొండలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న మహా చండీయాగంలో హుస్నాబాద్ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి అండ

*** 32 మంది లబ్ధిదారులకు రూ.32.03 లక్షల చెక్కుల పంపిణీ**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి: పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందని అక్కన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుర ప్రభాకర్ గౌడ్ అన్నారు. అక్కన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో 32 మంది లబ్ధిదారులకు రూ.32,03,712 విలువైన కల్యాణలక్ష్మి చెక్కులను తహసీల్దార్ మధుసూదన్‌తో కలిసి ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మంత్రి, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ చొరవతో నియోజకవర్గంలో సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అర్హులు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ పిలుపు

*** నవంబర్ 1న ఢిల్లీ నిరసనకు ప్రజలు తరలిరావాలన్న నాయకులు**



జనగామ, ప్రజాస్ఫూర్తి : ఏఐసీసీ పిలుపు మేరకు 'ఓట్ బచావో-దేశ్ బచావో' కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ అధ్యక్షతన ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐ సీసీ పరిశీలకులు కేబీఆర్ నాయుడు మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అక్రమ తొలగింపులు జరగకుండా ఎన్నికల సం ఘం పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఓటుహక్కు పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ఎమ్మె ల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీ లా మైదానంలో జరిగే భారీ నిరసనకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపు నిచ్చారు. అలాగే ఎల్‌నినో ప్రభావం పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూ చించారు. ప్రతి గ్రామం, వార్డు, బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను పరిశీలించి అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూడాలని నియోజకవర్గ ఇన్‌చార్జి కొ మ్మూరి ప్రతాప్ రెడ్డి కోరారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య,టీపీసీసీ కోఆర్డినేటర్ అరికెల నర్సారెడ్డి, దుద్దిళ్ల శ్రీనుబాబు, డాక్టర్ లక్ష్మీనారా యణ నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బలమణి శ్రీనివాస్, పాలకుర్తి ఇన్‌చార్జి ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, కంచ రాములు, డాక్టర్ రాజమౌళి,పట్టణ అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, ఉడత రవి, వేముల మల్లేష్, బడికే ఇందిరా, లోకుంట్ల ప్రవీణ్, మజీద్ అప్సర్,జాయ మల్లేష్ తదితర కాంగ్రెస్ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్21 కెనాల్ ప్రతిపాదనను రద్దు చేయాలని
# మందు డబ్బాలతో వాటర్ ట్యాంక్ ఎక్కి రైతుల నిరసన



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:గౌరవెల్లి ప్రాజెక్టు ఉపకాలువ నిర్మాణం కోసం ప్రతిపాదించిన ఎల్ 21 కెనాల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరిగిరి గ్రామంలో బాధిత రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు.సోమవారం గ్రామంలోని రైతు వేదిక వద్ద ఉన్న వాటర్ ట్యాంక్‌పైకి క్రిమిసంహారక మందు డబ్బాలతో ఎక్కి రైతులు తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాధిత రైతులు జీల సంపత్,మంతెన శంకర్ బాబు,జీల రవి,చందు,జీల ఐలయ్య, జేరిపోతుల రవి వర్మ, మంతెన మహేందర్, మంతెన శ్రీనివాసులు మాట్లాడుతూ ఎల్ 21 కాలువ నిర్మాణం వల్ల తమకు చెందిన సుమారు 7ఎకరాల 13గుంటల విలువైన వ్యవసాయ భూములు, ప్లాట్లు పూర్తిగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు ఎలాంటి ప్రయోజనం లేని ఈ కాలువ ప్రతిపాదనను వెంటనే రద్దు చేసి, తమ భూములను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేద రైతులమైన తాము ఈ ప్రాజెక్టు వల్ల రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఇదే గ్రామానికి చెందిన జీల సంపత్ అనే రైతు మాట్లాడుతూ తన వ్యవసాయ పొలం నుండే మూడు కాలువలు వెళ్తుండడంతో దాదాపు 6ఎకరాల సాగుభూమిని కోల్పోతున్నానని కన్నీరుమున్నీరయ్యారు. రైతులు వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి ఆందోళన చేస్తున్న సమాచారం అందుకున్న తహసిల్దార్ కనకయ్య, ఎస్సై జగదీశ్వర్, సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ట్యాంక్‌పై ఉన్న రైతులతో వారు చర్చలు జరిపారు.ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి,పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అధికారుల భరోసాతో రైతులు తమ ఆందోళనను విరమించి కిందకు దిగివచ్చారు. కోట్లాది రూపాయల విలువచేసే ఫ్లాట్లు నిర్మించిన స్థలంలో నుండే ఈ కాలువ నిర్మాణం ఉందని దీంతో పెద్ద ఎత్తున నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు,ప్రభుత్వం స్పందించి తమ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జీల మల్లేష్,జీల దనేందర్,జీల కుమారస్వామి,జీల రాజేశం, మంతెన శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# MOVIE TIME



## ఫిక్షన్ పేరుతో చారిత్రక అసత్యాలా?



ప్రభాస్ ఫౌజీ మూవీ చిక్కుల్లో పడింది. ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా ఇటీవల రిలీజ్ చేసిన గ్లింప్స్‌పై సుభాష్ చంద్రబోస్ మునిమనవడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. చారిత్రక సత్యాలను వక్రీకరించి ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారని ఆరోపించారు.

**ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా...**

ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అక్టోబర్ 23న ఫౌజీ గ్లింప్స్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ ఆర్మీలో రహస్య గూఢచారిగా ప్రభాస్ పనిచేసినట్లు చూపించారు. 1942లో బెర్లిన్‌లో హిట్లర్, సుభాష్ చంద్రబోస్ మధ్య మీటింగ్‌తోనే ఈ గ్లింప్స్ ప్రారంభమైంది. ఆ తర్వాత బ్రిటీషర్లకు వ్యతిరేకంగా గూఢచారి చేపట్టిన సీక్రెట్ మిషన్, భగవద్గీత ఆధారంగా సృష్టించిన కోడ్ గురించి వివరిస్తూ ప్రభాస్ పాత్రకు నేతాజీ ఇచ్చిన ఎలివేషన్లు ఈ గ్లింప్స్‌కు హైలైట్‌గా నిలిచాయి. చివరలో సైనికుడి లుక్‌లో పెద్ద గన్‌తో ప్రభాస్ గ్లింప్స్‌లో కనిపించారు.

**రికార్డ్ వ్యూస్...**

ప్రభాస్ అభిమానులను ఈ గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. రికార్డ్ వ్యూస్‌ను రాబట్టింది. కాగా ఈ గ్లింప్స్‌పై సుభాష్ చంద్రబోస్ ముని మనవడు చంద్రకుమార్ బోస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఫౌజీ గ్లింప్స్‌లో నేతాజీ వ్యక్తిత్వాన్ని ఆయన స్థాయిని తక్కువ చేసి చూపించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## 19 ఏళ్ల తర్వాత.. మళ్లీ కంగనా రనౌత్

గత కొన్నేళ్లుగా కంగనా రనౌత్ చేసిన లేడీ ఓరియెంటెడ్ సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద వరుసగా బోల్తా కొడుతూ వస్తోన్నాయి. మంచి హిట్టు అందుకొని పదేళ్లు దాటిపోయింది. 2015లో రిలీజైన తను వెడ్స్ మను రిటర్న్స్ తర్వాత కంగనా నటించిన సినిమాలకు అవార్డులు వచ్చినా డబ్బులు మాత్రం రాలేదు. చివరకు తానే డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా మారి సినిమాలు చేసింది. నష్టాలే మిగిల్చడం తప్పితే కంగనా ఆ సినిమాలే ఏ విధంగా హెల్పవ్వలేదు. దాదాపు పంతొమ్మిదేళ్ల తర్వాత టాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇవ్వబోతుంది. తెలుగులో వెరైటీ సినిమాల డైరెక్టర్‌గా పేరుతెచ్చుకున్న రవిబాబు దర్శకత్వంలో కంగనా రనౌత్ ఓ సినిమాకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.

## ఖాకీడ్రెస్‌లో సాయిపల్లవి

సాయిపల్లవి ఫస్ట్ టైమ్ ఖాకీ డ్రెస్‌లో కనిపించబోతుంది. పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తోంది. ధనుష్ హీరోగా నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ రాజ్‌కుమార్ పెరియాసామీ దర్శకత్వంలో ఓమ్ పేరుతో ఓ యాక్షన్ మూవీ రాబోతుంది. ఎర్రచందనం అక్రమ రవాణా బ్యాక్‌డ్రాప్ ఈ తమిళ మూవీ తెరకెక్కుతోంది. 2015లో శేషాచలం అడవుల్లో ఇరవై మంది కూలీలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఎన్‌కౌంటర్ చేశారు. ఆ ఘటన తర్వాత స్మగ్లింగ్ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న చాలా మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అందులో కొందరు సెలిబ్రిటీలు కూడా ఉన్నారు. ఈ యదార్థ సంఘటనల నుంచి స్ఫూర్తి పొంది దర్శకుడు రాజ్‌కుమార్ పెరియాసామీ ఓ సినిమాను రూపొందిస్తున్నారు.ఈ సినిమాలో సాయిపల్లవి పోలీస్ ఆఫీసర్ రోల్‌లో కనిపించబోతున్నట్లు మేకర్స్ వెల్లడించారు. నిత్యా రెడ్డి అనే రఫ్ అండ్ టఫ్ పోలీస్‌గా ఈ నాచురల్ బ్యూటీ కనిపించబోతున్నట్లు పేర్కొన్నారు. మాస్ యాంగిల్‌లో పవర్‌ఫుల్‌గా ఆమె క్యారెక్టర్ ఉండబోతున్నట్లు చూపించారు. శేషాచలం ఎన్‌కౌంటర్ కేసు ఇన్వేస్టిగేషన్‌లో పాల్గొన్న రియల్ పోలీస్ ఆఫీసర్ల స్ఫూర్తితో ఆమె పాత్రను దర్శకుడు డిజైన్ చేసినట్లు సమాచారం.



## విజయ్.. అంటే నాకు పిచ్చి ప్రేమ

తన వైవాహిక జీవితంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్న నెటిజన్లకు గట్టి బదులిచ్చారు రష్మిక. "నేను కష్టాల్లో ఉన్నప్పుడు విజయ్ నా పక్కన ఉన్నాడు. నేను బాధలో ఉన్నప్పుడు, నాకు సలహాలు, ఓదార్పు అవసరమైనప్పుడు కూడా నాతో పాటే నడిచాడు. నా వెన్నంటి నిలిచాడు. నా కోసం ఎన్ని అవరోధాలు, హద్దులు అయినా దాటే వ్యక్తి నా జీవితభాగస్వామిగా దొరకడం నా అదృష్టం. పెళ్లి తర్వాత కూడా మనం మళ్లీ పెళ్లి చేసుకుందాం చెప్పాలనిపించే తోడు కావాలి. అలాంటి ప్రపోజల్‌ను విజయ్‌తో నేను వెయ్యి సార్లు చేస్తాను... 100 సార్లు అంటే నా దృష్టిలో చాలా తక్కువే. విజయ్ అంటే నాకు పిచ్చి ప్రేమ"అంటూ పోస్ట్ చేసింది.



## చిట్ ఫండ్‌లో డబ్బులు పెట్టి.. అప్పులు చేస్తూ...

'ఆదర్శ కుటుంబం' సినిమాతోనే కెరీర్‌లో మొదటిసారి కామెడీ పాత్ర చేశానని అన్నది శ్రీనిధి శెట్టి. చిట్‌ఫండ్‌లో డబ్బులు పొగొట్టి అప్పులు చేస్తూ భర్తను ఇబ్బంది పెట్టే భార్యగా తన పాత్ర చాలా ఫన్నీగా ఉంటుందని చెప్పింది. ఆమె హీరోయిన్‌గా నటిస్తోన్న ఆదర్శ కుటుంబం మూవీ అక్టోబర్ 30న థియేటర్లలోకి రాబోతుంది. వెంకటేష్ హీరోగా నటిస్తోన్న ఈ సినిమాకు త్రివిక్రమ్ దర్శకత్వం వహిస్తున్నా రు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఆదర్శ కుటుంబం రిలీజ్ సందర్భంగా శ్రీనిధి శెట్టి పాత్రికేయులతో ముచ్చటించింది. ఆ విశేషాలివి...ఇందులో నేను ఇద్దరు పిల్లల తల్లిగా కనిపిస్తా. అమ్మ పాత్ర అయినప్పటికీ, సినిమాకి నో చెబుదామనే ఆలోచన ఒక్క క్షణం కూడా కలగలేదు. ఇలాంటి సినిమాలు, పాత్రలు అరుదుగా వస్తాయి. అంతలా ఈ కథ, క్యారెక్టర్ నా మనసును ఆకట్టుకున్నాయి. త్రివిక్రమ్ చెప్పినట్లు ఇది క్రైమ్ అంశాలతో సాగే డార్క్ కామెడీ మూవీ. నా కెరీర్‌లో కామెడీ పాత్ర చేయడం ఇదే మొదటిసారి. చిట్‌ఫండ్‌లో డబ్బులు పొగొట్టి అప్పులు చేస్తూ భర్తను ఇబ్బంది పెట్టే ఇల్లాలిగా చాలా ఫన్నీగా నా క్యారెక్టర్‌ను త్రివిక్రమ్ డిజైన్ చేశారు.. అని చెప్పుకుంటూ వచ్చింది.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.